RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | బుధవారం, మే 6, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 27 | పేజీలు: 8 | వెల : రూ.1



**ఇండిగో విమానంలో మంటలు..**

సురక్షితంగా బయటపడ్డ ప్రయాణికులు

# అక్రమ మైనింగ్‌పై హైడ్రా కఠిన చర్యలు

**ఒకేరోజు 6 ప్రాంతాల్లో భారీ ఆపరేషన్లు -**

**12 RMC ప్లాంట్లు, 6 క్రషింగ్ యూనిట్లు తొలగింపు**



హైదరాబాద్, మే 5:వాయిస్ టుడే : రాష్ట్రంలో అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై హైడ్రా (HYDRA) కఠిన చర్యలకు దిగింది. మంగళవారం ఒకేసారి ఆరు ప్రాంతాల్లో భారీ ఆపరేషన్ నిర్వహించి అనుమతులు లేకుండా నడుస్తున్న మైనింగ్, స్టోన్ క్రషింగ్ మరియు RMC యూనిట్లపై దాడులు చేపట్టింది. పోల్యూషన్ కంట్రోల్ బోర్డు (PCB), మైనింగ్ మరియు రెవెన్యూ శాఖల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు హైడ్రా రంగంలోకి దిగింది. సంబంధిత శాఖల సమన్వయంతో నిర్వహించిన ఈ చర్యల్లో 12 =వీజ ప్లాంట్లు, 6 స్టోన్ క్రషింగ్ యూనిట్లను తొలగించారు.

### 6 ప్రాంతాల్లో సమాంతర దాడులు

రంగారెడ్డి జిల్లాలోని గండిపేట మండలం వట్టినాగులపల్లి, శేరిలింగంపల్లి మండలం గౌలిదొడ్డి, శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడ వంటి ప్రాంతాల్లో ఈ దాడులు నిర్వహించారు. ఒకేసారి ఆరు చోట్ల చర్యలు చేపట్టి అక్రమ మైనింగ్ కార్యకలాపాలకు హైడ్రా చెక్ పెట్టింది. అనుమతులు లేకుండా క్వారీలు తవ్వడం, స్టోన్ క్రషింగ్ యూనిట్ల ద్వారా అధికంగా దుమ్ము వ్యాప్తి చేయడం వల్ల

(మిగతా 2వ పేజీలో)



# ఇది రైతు పక్షపాతి.. అన్నదాతకు అండగా నిలిచే ప్రభుత్వం

**25 లక్షల మంది రైతన్నలకు 21 వేల కోట్లకు పైగా రుణమాఫీ**

**రైతుల దీవెనలతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రతి హామీ అమలు..**

**రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**నాడు వై.యస్,నేడు రేవంత్ రైతు సంక్షేమం కోసం కృషి..**

**వేలాదిగా పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు**

**రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా ప్రారంభంలో మంత్రులు,ఎంపీ,మేయర్,ఎమ్మెల్యేలు**

వాయిస్ టుడే,హనుమకొండ జిల్లా: రాష్ట్రంలోని రైతుల అభివృద్ధి,సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని..తమది రైతు పక్షపాతి ప్రభుత్వమని,అన్నదాతకు అండగా నిలిచే ప్రభుత్వం అని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాను రాష్ట్ర మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు,మేయర్ సమక్షంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

### 25లక్షల రైతులకు 21వేల కోట్ల రైతు రుణమాఫీ..

ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాలో రైతులను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ

(మిగతా 2వ పేజీలో)



## క్లారిటీతో కవిత... మిస్సైన షర్మిళ



## జూన్2లోపు కేబినెట్ విస్తరణ



## దోపిడీ వెనుక ఆ ముఠా

కరీంనగర్, మే 5 (వాయిస్ టుడే) : ప్రశాంతతకు మారుపేరైన ఆ నగరం ఉలిక్కిపడింది. నిత్యం రద్దీగా ఉండే ఆ వీధి, పసిడి కాంతుల మధ్య వెలిగిపోయే ఒక వాణిజ్య సముదాయం అల్లకల్లోలంగా మారింది. ఆయుధాలతో వచ్చిన దుండగులు క్షణాల్లో చేసిన అలజడి కేవలం ఆస్తి నష్టాన్ని మాత్రమే కాదు.. పౌరుల భద్రతపై అనేక ప్రశ్నలను లేవనెత్తారు. పట్టపగలే కాల్పుల శబ్దాలతో దద్దరిల్లిన ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొనగా, అప్పటి వరకు సాధారణంగా సాగిపోతున్న జనజీవనం స్తంభించింది. ఇప్పుడు ఆ ముఠా ఎక్కడుంది? ఎటు వెళ్లింది? అన్న ఉత్కంఠ నెలకొన్న తరుణంలో, పోలీసులు ఒక కీలకమైన ప్రకటనతో ముందుకు వచ్చారు మాజీ ఎమ్మెల్యే కుమారుడికి షాకిచ్చిన పోలీసులు కరీంనగర్‌లో కలకలం రేపిన పీఎంజే చోరీ తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ నగరంలోని రద్దీ ప్రాంతంలో పీఎంజే జువెలరీ షాపులో జరిగిన కాల్పులు, చోరీ ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. నిందితులు పక్కా ప్లాన్‌తో వచ్చి, సిబ్బందిని బెదిరించి బంగారం అపహరించడమే కాకుండా కాల్పులకు తెగబడడం పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. ఈ ఘటనపై స్పందించిన పోలీస్ శాఖ, నిందితుల వేటను ముమ్మరం చేసింది. ఘటనా స్థలంలో సేకరించిన ప్రాథమిక ఆధారాలు, సాక్ష్యాల ప్రకారం..,

(మిగతా 2వ పేజీలో)

# మోడీ సభ నుంచి ఆపరేషన్ తెలంగాణ



హైదరాబాద్, మే 5 (వాయిస్ టుడే) : తెలంగాణ రాజకీయాల్లో మరోసారి వేడి రాజుకుంది. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారు కావడంతో రాష్ట్ర బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మోదీ తొలిసారి తెలంగాణ గడ్డపై అడుగుపెడుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. మే 10న హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ పర్యటన కేవలం ప్రభుత్వ కార్యక్రమాలకే పరిమితం కాకుండా, రాబోయే ఎన్నికలకు శంఖారావంగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు

(మిగతా 2వ పేజీలో)



# నల్లాల దగ్గర అర్ధరాత్రి నిరీక్షణాలు

హైదరాబాద్, మే 5 (వాయిస్‌టుడే) : భానుడి భగభగలకు నగరం విలవిలలాడుతోంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు తోడు తాగునీటి కొరత తోడవడంతో సామాన్యుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. నగరానికి నీటిని అందించే ప్రధాన జలాశయాల్లో నిల్వలు వేగంగా పడిపోతుండటమే ఈ దుస్థితికి ప్రధాన కారణం.నగర దాహార్తిని తీర్చే నాగార్జునసాగర్, ఎల్లంపల్లి వంటి జలాశయాల్లో నీటి నిల్వలు ఆందోళనకర స్థాయికి చేరుకున్నాయి.నాగార్జునసాగర్‌లో పూర్తి స్థాయి సామర్థ్యం 312 టీఎంసీలు కాగా, ప్రస్తుతం కేవలం 160 టీఎంసీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఎల్లంపల్లిలో ఇక్కడ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. 20 టీఎంసీల సామర్థ్యానికి గాను నిల్వలు 9 టీఎంసీలకు

(మిగతా 2వ పేజీలో)

# ఇది రైతు పక్షపాతి.. అన్నదాతకు అండగా నిలిచే ప్రభుత్వం

రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ మెగా రైతు మేళాకు భారీగా తరలివచ్చిన రైతులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు అవసరమైన ఆధునిక వ్యవసాయ యంత్రాలు,పరికరాలను సబ్సిడీపై అందజేస్తూ వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ 2 లక్షల రూపాయల పంట రుణమాఫీ,సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్,ఎకరాకు 12వేల రూపాయల రైతు భరోసా వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు 25 లక్షల మంది రైతన్నలకు 21 వేల కోట్లకు పైగా రైతులకు ప్రభుత్వం రుణమాఫీ సహాయాన్ని అందించి అండగా నిలిచినట్లు పేర్కొన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి “భూభారతి” వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.



**రైతుల దీవెనలతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం..**

“ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక”లో భాగంగా ప్రభుత్వం ప్రజల మధ్యకే వెళ్లి గ్రామాలు,వార్డుల స్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరిస్తోందన్నారు. అదే కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాలు,మెగా రైతు మేళాలు నిర్వహిస్తూ రైతులకు నూతన సాంకేతికతను పరిచయం చేస్తున్నామని పేర్కొన్నారు. రైతుల దీవెనలతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని..ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ ఇప్పటివరకు లక్షలాది మంది రైతులకు భారీ స్థాయిలో రుణమాఫీ చేసి అండగా నిలిచినట్లు మంత్రి తెలిపారు. రైతును రాజుగా నిలబెట్టే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఎదగడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలే కారణమని చెప్పారు. రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో ధాన్యం కొనుగోలు చేస్తోందన్నారు. ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో కూడా రైతుల సమస్యలపై విస్తృతంగా చర్చించి వాటి పరిష్కారానికి నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలుపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని,ప్రభుత్వం రైతుల వెంటే నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

“రైతు బలంగా ఉంటేనే రాష్ట్రం బలపడుతుందని..రైతు ఆనందం--ప్రభుత్వ ఆనందం” అని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రైతులకు అవసరమైన అన్ని విధాల సహాయం అందిస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**నాడు వై.యస్,నేడు రేవంత్ రైతు సంక్షేమం కోసం కృషి..**

రాష్ట్ర పర్యావరణ,అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఆనాడు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతుల సంక్షేమానికి,ప్రాజెక్టుల గురించి కృషి చేశారని..నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. గతేడాది అత్యధిక వరి పండిన రాష్ట్రంగా మన రాష్ట్రం నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. రైతు సంక్షేమం కోసం క్యాబినెట్లో విస్తృత చర్చ జరిగిందన్నారు. పంటల సాగులో రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించాలని రైతులకు సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజల అభివృద్ధి,సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. నిరుపేదలు బాగుపడాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని దేవాలయాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా పరిపాలన చేస్తున్నారని అన్నారు. రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరితపిస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు వరంగల్ వేదికగా మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాను నిర్వహిస్తున్నారని అన్నారు. నాడు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏకకాలంలో రుణమాఫీ చేశారని,ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో రుణమాఫీ చేశారని అన్నారు. వరి పండించిన రైతులకు బోనస్ గా 500 రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నారని అన్నారు. రైతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయంలో ప్రోత్సహిస్తున్నారని అన్నారు. సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలను పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయం చేస్తేనే కాదు రైతులు సంతోషంగా ఉండే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటును ధరను కల్పించి ప్రతి గింజను కొనుగోలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రాజ్య ప్రభుత్వమని అన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయాన్ని చేసుకునే విధంగా సబ్సిడీ యంత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. స్టాల్స్ లో ఏర్పాటు చేసిన వ్యవసాయ యంత్రాలు,పనిముట్లు,వ్యవసాయ సంబంధిత అంశాల గురించి రైతులు తెలుసుకోవాలని సూచించారు.

**రైతు రుణమాఫీ గొప్ప విషయం..**

రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని..రైతు రుణమాఫీ చేయడం గొప్ప విషయం అని, రైతు భరోసా,రైతు బీమా పథకాలను అందిస్తున్నారని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. వ్యవసాయ పనిముట్లకు 50% సబ్సిడీ ఇస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులతో ఆధునిక పంటల సాగు విధానం గురించి రైతులు తెలుసుకోవాలని,అదేవిధంగా పంటల మార్పిడి చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటూ చేయూతగా నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో భూసార పరీక్షలు నిర్వహించుకున్న ఐదుగురు రైతులకు పత్రాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,కొండా సురేఖ,ధనసరి అనసూయ సీతక్క తదితరుల చేతుల మీదుగా అందజేశారు. స్టాల్స్ ను పరిశీలించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,కొండా సురేఖ,ఎంపీ కావ్య,ఎమ్మెల్యేలు కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రైతు మేళాలో వ్యవసాయ,అనుబంధ రంగాలకు సంబంధించిన దాదాపు 150 స్టాల్స్ ను పరిశీలించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సభాధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో స్టేషన్ ఘనపూర్,పరకాల,వర్ధన్నపేట ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,రేవూరి ప్రకాశ్ రెడ్డి,కే.ఆర్ నాగరాజు,గండ్ర సత్యనారాయణ రావు,గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి,రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాషా,హనుమకొండ,వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి,డాక్టర్ సత్య శారద,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజిత్ ఖాన్,స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానసరాంప్రసాద్,వ్యవసాయ కమిషనర్ సురేంద్రమోహన్,రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, హాకా మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి,అదనపు కలెక్టర్లు రవి,సంధ్యారాణి,జిల్లా వ్యవసాయ అధికారులు రవీందర్ సింగ్,రాజమణి, ఉద్యాన శాఖ అధికారి అనసూయ,ప్రజాప్రతినిధులు,మార్కెట్ కమిటీ చైర్మన్లు,వివిధ శాఖల జిల్లా అధికారులు,అధికారులు,ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్2లోపు కేబినెట్ విస్తరణ



హైదరాబాద్, మే 5 (వాయిస్ టుడే) : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి రెండున్నరేళ్లు పూర్తవుతున్న తరుణంలో రాష్ట్ర రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. పరిపాలనలో వేగం పెంచడం, రాబోయే సవాళ్లను ఎదుర్కోవడం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించేందుకు సిద్ధమవుతున్నారు. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం కనిపిస్తోంది.అందుతున్న సమాచారం ప్రకారం మంత్రివర్గంలో ముగ్గురు కొత్త వాళ్లకు చోటు దక్కే అవకాశం కనిపిస్తోంది. ఇందులో ఖాళీగా ఉన్న ఒక స్థానంతో పాటు, పనితీరు సరిగా లేని ఇద్దరు మంత్రులను తప్పించి వారి స్థానాలను భర్తీ చేయాలని అధిష్ఠానం భావిస్తోంది. ముఖ్యంగా ప్రజలతో నేరుగా సంబంధం ఉండే కీలక శాఖల మంత్రుల పనితీరుపై ఇప్పటికే హైకమాండ్ నివేదికలు తెప్పించుకుంది. కొన్ని ప్రతిష్ఠాత్మక హామీల అమలులో వెనుకబడిన శాఖల బాధ్యతలను సమర్థులకు అప్పగించేలా భారీ మార్పులు జరగనున్నాయి.కేబినెట్ పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అంశం మరోసారి చర్చకు వచ్చింది. తనకు మంత్రి పదవి ఇస్తామని గతంలో హైకమాండ్ హామీ ఇచ్చిందని ఆయన పదేపదే చెప్తున్నారు. అయితే, ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ఇప్పటికే తన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పాటు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రులుగా ఉన్నారు. దీంతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఈసారి కేబినెట్ లో చోటు దక్కుతుందా లేదా అనేది ఆసక్తి రేపుతోంది. అయితే కోమటిరెడ్డి సోదరుల్లో ఒకరికే అవకాశం అనే నిబంధనను అధిష్ఠానం తెరపైకి తెచ్చినట్లు సమాచారం. ఒకవేళ రాజగోపాల్‌రెడ్డికి చోటు కల్పించాల్సి వస్తే, వెంకట్‌రెడ్డిని కేబినెట్ నుంచి తప్పించే అవకాశం ఉంది. పైగా సీఎం రేవంత్ రెడ్డితో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి గ్యాప్ వచ్చినట్లు సమాచారం.మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు ఉండబోతున్నాయని తెలియగానే పలువురు సీనియర్లు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఎస్టీ కోటాలో మహబూబాబాద్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, బాలూ నాయక్ మధ్య పోటీ నెలకొంది. బీసీ కోటాలో మున్నూరు కాపు వర్గం నుండి ఆది శ్రీనివాస్ పేరు వినిపిస్తోంది. ఇక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ కూడా మంత్రివర్గంలో చోటుకోసం ప్రయత్నిస్తున్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సైతం కేబినెట్ లోకి వెళ్లాలని ఆశిస్తున్నట్టు సమాచారం.కేవలం కేబినెట్ మాత్రమే కాకుండా, టీపీసీసీలో ఖాళీగా ఉన్న కార్యనిర్వాహక అధ్యక్షుల నియామకంపై కూడా కసరత్తు జరుగుతోంది. ఎస్సీ మాదిగ వర్గం నుంచి సంపత్ కుమార్, ఎస్టీ లంబాడ వర్గం నుంచి బలరాం నాయక్ లేదా బెల్లయ్య నాయక్ ను కార్యవర్గంలోకి తీసుకునే అవకాశం ఉంది. రెడ్డి సామాజిక వర్గం నుంచి నాయిని రాజేందర్ రెడ్డి లేదా చామల కిరణ్ కుమార్ రెడ్డికి చోటు దక్కవచ్చు. మైనార్టీల నుంచి అజ్మతుల్లా, ఫహీమ్ ఖురేషీ స్థానం ఆశిస్తున్నారు. వీళ్లతో పాటు ప్రచార కమిటీ ఛైర్మన్‌గా మధుయాష్కీని కొనసాగించాలా లేదా అన్నది, కోశాధికారిగా రోహిన్ రెడ్డి నియామకం వంటి అంశాలపై త్వరలోనే స్పష్టత రానుంది.మొత్తానికి జూన్ 2 లోపు జరగబోయే ఈ మార్పులు అటు ప్రభుత్వంలోనూ, ఇటు పార్టీలోనూ కొత్త జోష్ నింపుతాయా లేక అసంతృప్తులకు దారితీస్తాయా అన్నది వేచి చూడాలి.

### దోపిడీ వెనుక ఆ ముఠా



ఇది ఒక ప్రణాళికాబద్ధమైన నేరమని అధికారులు నిర్ధారించారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఈ కేసు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. బయటపడ్డ ముఖచిత్రాలు నేరం జరిగిన వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, జువెల్లరీ, పరిసర ప్రాంతాల్లోని సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించారు. ఐదుగురు నిందితులకు సంబంధించిన స్పష్టమైన చిత్రాలు సేకరించారు. ఈ ఫుటేజీ ఆధారంగా నిందితుల ముఖచిత్రాలను పోలీసులు విడుదల చేశారు. ప్రజలు ఈ ముఖాలను గుర్తించి, పోలీసులకు సహకరించాలని కోరుతున్నారు. ఈ నిందితులు ఎక్కడైనా తలదాచుకొని ఉండవచ్చని, వారిని పట్టుకోవడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పోలీసులు అభిప్రాయపడుతున్నారు. ముఖచిత్రాల విడుదల చేసి వారు తప్పించుకునే మార్గాలను మూసివేయాలని అధికారులు భావిస్తున్నారు దర్యాప్తులో తేలిన మరో దిగ్భ్రాంతికరమైన విషయం ఏంటంటే, ఈ చోరీకి పాల్పడింది ఒక అంతర్రాష్ట్ర ముఠా అని గుర్తించారు. పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చి, రెక్కీ నిర్వహించి నేరానికి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. ప్రమాదకరమైన ముఠాను పట్టుకోవడానికి 12 ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఒక్కో బృందం ఒక్కో కోణంలో గాలింపు చేపడుతోంది. సరిహద్దు ప్రాంతాలతో పాటు, నిందితులు వెళ్లేందుకు అవకాశం ఉన్న అన్ని రహదారులను జల్లెడ పడుతుంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారి సెల్ ఫోన్ సిగ్నల్స్, ప్రయాణ మార్గాలను విశ్లేషిస్తున్నారు. ఆచూకీ తెలిపితే లక్ష ఈ కేసులో పురోగతి సాధించేందుకు పోలీసులు ప్రజలకు భారీ ఆఫర్ ప్రకటించారు. నిందితుల ఆచూకీ తెలిపిన వారికి లేదంటే ఎక్కడ ఉన్నారో సమాచారం అందించిన వారికి రూ. 1,00,000 (లక్ష) నగదు అందజేస్తామని ప్రకటించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. నిందితుల కదలికలపై అనుమానం ఉన్నవారు స్పందించాలని, తద్వారా ఈ అంతర్రాష్ట్ర నేరగాళ్లను కటకటాల్లోకి నెట్టే అవకాశం ఉంటుందని పోలీసులు పిలుపునిచ్చారు. సంప్రదించాల్సిన నంబర్లు నిందితుల గురించి సమాచారం తెలిసిన వారు నేరుగా పోలీసు అధికారులకు ఫోన్ చేయవచ్చు. ఇందుకోసం ప్రత్యేకంగా 8712670762, 8712670711, 8712670713 నంబర్లను కేటాయించారు. ఈ నంబర్లు 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని, ఏ చిన్న సమాచారం అయినా కేసు దర్యాప్తునకు సహాయ పడుతుందని పోలీసులు తెలిపారు. నేరస్తులను పట్టుకోవడంలో పౌర సమాజం బాధ్యతా యుతంగా వ్యవహరించాలని, పోలీసులకు తోడ్పాటు అందించాలని కోరుతున్నారు. ఈ సాహసోపేత చర్య ద్వారా నేరగాళ్లను పట్టుకొని, నగరంలో మళ్లీ మునుపటి ప్రశాంతతను నెలకొల్పడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేస్తోంది.

## అక్రమ మైనింగ్‌పై హైడ్రా కఠిన చర్యలు

పరిసర ప్రాంతాల్లో కాలుష్యం పెరుగుతోందని అధికారులు పేర్కొన్నారు. బండరాళ్ల పేలుళ్ల కారణంగా సమీప నివాస ప్రాంతాలకు ముప్పు ఏర్పడుతుండటంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

**యంత్ర సామగ్రి తొలగింపు**

అక్రమంగా నడుస్తున్న యూనిట్లను కేవలం కూల్చివేయడం మాత్రమే కాకుండా, భవిష్యత్తులో తిరిగి కార్యకలాపాలు కొనసాగించకుండా యంత్ర సామగ్రిని పూర్తిగా తొలగించారు. గతంలో మైనింగ్, గ్రాజీదీ శాఖలు ఇచ్చిన హెచ్చరికలను పట్టించుకోకపోవడంతో ఈసారి కఠిన చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అక్రమ మైనింగ్, క్రషింగ్, =వీజ యూనిట్లు ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల ఆదాయ నష్టాన్ని కలిగిస్తున్నాయని అధికారులు వెల్లడించారు. కొన్ని యూనిట్లు బడాబాబుల అండతో నడుస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పీసీబీ, మైనింగ్, రెవెన్యూ శాఖల ఫిర్యాదులతో హైడ్రా సహకారంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అక్రమ కార్యకలాపాలపై భవిష్యత్తులో కూడా ఇలాంటి కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## నల్లాల దగ్గర అర్ధరాత్రి నిరీక్షణలు

పడిపోయాయి. మే నెలలో ఈ మట్టాలు మరిన్ని కనిష్ఠ స్థాయికి పడిపోయే ప్రమాదం ఉండటంతో జలమండలి అత్యవసర పంపింగ్ చర్యలకు సిద్ధమవుతోంది.సాధారణంగా రోజు విడిచి రోజు రావాల్సిన నీరు, ఇప్పుడు మూడు నాలుగు రోజులకోసారి సరఫరా అవుతోందని పలు ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు. సరఫరా అయ్యే కొద్ది సమయం కూడా నీటి ఒత్తిడి (ప్రెషర్) తక్కువగా ఉండటంతో బిందెలు నిండటానికి గంటల కొద్దీ వేచి చూడాల్సి వస్తోంది. సీతాఫల్‌మండి, డీబీఆర్ లేన్ వంటి ప్రాంతాల్లో ప్రజలు నిద్ర మానుకొని అర్ధరాత్రి వేళ నీటి కోసం వీధుల్లో ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది.ఒకవైపు నీటి కొరత వేధిస్తుంటే, మరోవైపు పాతబస్తీ, ఖైరతాబాద్, అమీర్‌పేట వంటి ప్రాంతాల్లో పైపులైన్ల లీకేజీల కారణంగా మురుగు నీరు కలిసి వస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నల్లా వదిలిన మొదటి 15-20 నిమిషాల పాటు కలుషిత నీరు వస్తుండటంతో, వాటిని వదిలేయడం వల్ల భారీగా నీరు వృథా అవుతోంది.నల్లా నీరు సక్రమంగా అందకపోవడంతో ప్రజలు ప్రైవేటు ట్యాంకర్లపై ఆధారపడుతున్నారు. దీనివల్ల ఖర్చులు పెరగడమే కాకుండా, ట్యాంకర్ల కోసం కూడా రోజుల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. నగరవ్యాప్తంగా సుమారు 14.43 లక్షల కనెక్షన్ల ద్వారా ప్రతిరోజూ 2,647 మిలియన్ లీటర్ల నీటిని సరఫరా చేస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం జనం దాహార్తి తీరడం లేదు.ఖైరతాబాద్, బేగంపేట, ముషీరాబాద్, చందానగర్, కూకట్‌పల్లి సహా దాదాపు అన్ని ప్రధాన ప్రాంతాల్లో నీటి కష్టాలు తీవ్ర రూపం దాల్చాయి. అధికారులు యుద్ధ ప్రాతిపదికన స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని నగరవాసులు కోరుతున్నారు.

## మోడీ సభ నుంచి ఆపరేషన్ తెలంగాణ

భావిస్తున్నారు.మే 10న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు బీజేపీ సర్వసన్నద్ధమవుతోంది. ఈ సభకు ‘జానగ్రహ సభ’ అని పేరు పెట్టింది. గత ఎన్నికల్లో సాధించిన విజయాలు, ప్రభుత్వ వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోవాలనే లక్ష్యంతో ఈ పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఈ సభ ద్వారా రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ పార్టీలపై నేరుగా విమర్శనాస్త్రాలు సంధించే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున జన సమీకరణ చేసి, కేడర్‌లో నూతన ఉత్తేజాన్ని నింపాలని హైకమాండ్ భావిస్తోంది.రాజకీయ సభతో పాటు, హైదరాబాద్ పరిధిలో దాదాపు రూ.7,700 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. మౌలిక సదుపాయాలు, రవాణా, ఇతర ప్రజాహిత కార్యక్రమాలకు సంబంధించిన ఈ భారీ కేటాయింపుల ద్వారా తెలంగాణ అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ భావిస్తోంది.ఈ ఏడాది జరగనున్న జీహెచ్ఎంసీ మేయర్ ఎన్నికలే లక్ష్యంగా బీజేపీ తన అడుగులు వేస్తోంది. గత ఎన్నికల్లో అనూహ్య రీతిలో పుంజుకున్న బీజేపీ, కాంగ్రెస్‌ను మూడో స్థానానికి పరిమితం చేసి ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. ఈసారి ఎలాగైనా మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. మే 4న విడుదలయ్యే ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఘనవిజయం సాధిస్తుందని ఆ పార్టీ నమ్మకంగా ఉంది. ఆ గెలుపు ఉత్సాహంతో తెలంగాణలో ‘ఆపరేషన్ తెలంగాణ’ను ప్రారంభించి, దక్షిణాదిలో తన పట్టును మరింత బిగించాలని చూస్తోంది.

## క్లారిటీతో కవిత... మిస్సైన షర్మిళ

హైదరాబాద్, మే 5 (వాయిస్ టుడే) : తెలంగాణాలో వైఎస్సార్ టీపీని స్టార్ట్ చేసి మూడేళ్ళు నడిపి కాంగ్రెస్ లో విలీనం చేసి ఏపీకి వచ్చి పీసీసీ చీఫ్ గా అయిన షర్మిల తన రాజకీయ పొరాటం వైసీపీ మీదనే అని గట్టిగా చెప్పలేకపోయారు అని గుర్తు చేస్తున్నారు. ఆమె వైసీపీ అధినేత జగన్ ని నేరుగా టార్గెట్ చేయడంతో పాటు వ్యక్తిగత అంశాలు కూడా తెర మీదకు రావడంతో షర్మిల ఇంటి పోరునే రాజకీయ పోరాటంగా మార్చుకున్నారు అన్న భావన అయితే జనంలోకి వెళ్ళింది అని ప్రచారంలో ఉన్న మాట. కట్ చేస్తే తెలంగాణాలో మరో చెల్లెలు కవిత పార్టీ పెట్టారు. ఆ పార్టీ కూడా గులాబీ పార్టీని పోలిన పేరుతోనే టీఆర్ఎస్ గా నామకరణం చేశారు. మరి కవిత రాజకీయ పంథా ఎలా ఉంటుంది అన్నది పెద్ద చర్చగా ఉంది. కవిత ఈ మధ్య కేసీఆర్ మీద విమర్శలు చేశారు. దాని మీద చాలా మంది ప్రతి విమర్శలు కూడా ఆమె మీద చేశారు. తండ్రిని పట్టుకుని కవిత ఇంతింత విమర్శలు చేస్తారా అని కూడా నిలదీశారు. అయితే దానికి కవిత మీట్ ది ప్రెస్ లో క్లారిటీ ఇచ్చారు. తాను విమర్శిస్తున్నది బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ని కానీ తన తండ్రి కేసీఆర్ ని కాదని ఆమె స్పష్టం చేశారు. తనకు తల్లిదండ్రులు ఎంతో చేశారని వారి వల్ల ఏ ఇబ్బంది రాలేదని ఆమె అన్నారు. అయితే రాజకీయ సిద్ధాంత పరంగానే తాను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ని విమర్శిస్తున్నాను అని ఆమె చెప్పుకొచ్చారు కేసీఆర్ లేకపోతే తన జీవితం జన్మ లేవని కూడా ఎమోషనల్ గా కామెంట్స్ చేశారు. తనది సిద్ధాంత బద్ధమైన పోరాటమే తప్ప ఇంటి పోరు కాదని పక్కా క్లారిటీతో కవిత చెప్పిన జవాబు తెలంగాణా సమాజానికి వివరణగానే అనుకోవాల్సి ఉంది. ఈ విధంగా ఆదిలోనే కవిత తన మీద వస్తున్న విమర్శలకు చెక్ పెట్టేశారు. కేసీఆర్ తండ్రి అని ఆయనను ఆయన మీద విమర్శలు ఏంటి అని సామాన్య జనంలో కూడా ఉండే అభిప్రాయాలకు సందేహాలకు ఆమె తెర దించారని అనుకోవాల్సి ఉంది. రక్త సంబంధం ఒక ప్రధాన సెంటిమెంట్. రాజకీయాల్లో చూస్తే అది ఎంతో ప్రభావం చూపిస్తుంది. అందుకే రాజకీయంగానే కాదు అన్ని విధాలుగా పెద్ద అయిన కేసీఆర్ విషయంలో కవిత వ్యూహాత్మకంగానే నమస్కార బాణం వేసారు అని భావించాలి.

## ఇండిగో విమానంలో మంటలు.. సురక్షితంగా బయటపడ్డ ప్రయాణికులు

హైదరాబాద్ నుంచి చండీగఢ్ వెళ్లిన ఇండిగో విమానంలో పెను ప్రమాదం తప్పింది. విమానం చండీగఢ్‌లో ల్యాండ్ అయిన తర్వాత ఒక ప్రయాణికుడికి చెందిన ఎలక్ట్రానిక్ పరికరంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన క్యాబిన్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకురావడంతో ప్రయాణికులందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, ఇండిగో విమానం 6ఈ 108 హైదరాబాద్ నుంచి చండీగఢ్ చేరుకుంది. విమానం ల్యాండ్ అయి నిలిచి ఉన్న సమయంలో ఒక ప్రయాణికుడి వ్యక్తిగత ఎలక్ట్రానిక్ పరికరంలో మంటలు వచ్చినట్లు సిబ్బంది గుర్తించారు. క్యాబిన్ సిబ్బంది వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా, తక్షణమే విమానం నుంచి అందరినీ ఖాళీ చేయించి టెర్మినల్‌కు తరలించారు. “మే 5న ఈ ఘటన జరిగింది. ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నారు. అవసరమైన తనిఖీల తర్వాత విమానం తిరిగి కార్యకలాపాలు ప్రారంభిస్తుంది. మా కస్టమర్లు, సిబ్బంది భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత” అని ఇండిగో సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది.



# డీజీపీ సివి ఆనంద్ ఐపీఎస్‌కు అభినందన సత్కారం

హైదరాబాద్, మే 05: తెలంగాణ రాష్ట్ర డీజీపీగా సి.వి.ఆనంద్ ఐపిఎస్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బర్కత్ పుర ప్రాంతానికి చెందిన సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సికింద్రాబాద్ జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శరత్ శ్యామ్ నేతృత్వంలో మంగళవారం ప్రతినిధులు కలిసి అభినందించి ఘనంగా సత్కరించారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో ప్రజలకు అవగాహన కల్పించడంలో పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులు కృషి చేయాలని సివి ఆనంద్ సూచించారు. సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సికింద్రాబాద్ జోన్ ప్రెసిడెంట్ ఎస్. నారాయణ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శరత్ శ్యామ్, ఎం. చంద్రశేఖర్ ఫరీదుద్దీన్ యూనస్, డాక్టర్ యూసుఫ్ హమీదీ, అబ్దుల్ ఖాదర్, సయ్యద్ ఖలీద్ షా చిస్తీ, నయీం, వినీత్, శ్రీమతి లత, శ్రీమతి బసంతి కౌర్, గుర్లీన్ సింగ్ మింటు, మెట్టుగూడ వెంకటేష్, సుజాత్ భాయ్, మల్లం రమేష్, పి.వి.డి. ప్రసాద్, మున్నా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బౌరంపేటలో శానిటేషన్ డ్రైవ్ -- తడి, పొడి చెత్త వేరు చేయాలి

### డిప్యూటీ కమిషనర్ సూచనలు

కుత్బుల్లాపూర్, మే 5(వాయిస్ టుడే): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్ వెంకట మణి కరన్ బౌరంపేటలోని సింహపురి కాలనీ లోని రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కాలనీ అసోసియేషన్, సభ్యులకు తడి చెత్త పొడి చెత్త పైన అవగాహన కార్యక్రమం నిర్వహించినారు అదేవిధంగా మీ ఇంటి నుండి వచ్చి చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరుచేసి ఇంటి వద్దకు వచ్చి స్వచ్ఛ ఆటోలుకు అందించాలని సూచించినారు, అదేవిధంగా గండి మైసమ్మ చౌరస్తా నుండి నర్సాపూర్ రోడ్డు వర్కు జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించినారు ముఖ్యంగా వీధులు పరిశుభ్రంగా ఉంచాలని, రోడ్ సైడ్ పిచ్చి మొక్కలు గార్బేజ్ లేకుండా శుభ్రపరచాలని, రోడ్ సైడ్ ఉన్నటువంటి సి డిడి వేస్ట్ తరలించాలని, కమర్షియల్ షాపులు హోటల్స్ వద్ద డస్ట్ బిన్లు పెట్టుకోవాలని, అలా చేయని వారి పైన "నోబిన్ నో లైసెన్స్" మరియు పెనాల్టీ విధిస్తామని సూచించారు, ఈ కార్యక్రమంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డిప్యూటీ ఇంజనీర్ అన్వేష్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ అశోక్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, ఎస్ ఎఫ్ ఎ లు, సిబ్బంది పాల్గొన్నారు.



## "ప్రతి ఓటు అమూల్యం -- ఎస్ ఐ ఆర్‌లో ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా కార్యకర్తలు కాపాడాలి"

కుత్బుల్లాపూర్ మే 5(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఈరోజు ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు , బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద మరియు మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి . కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు మరియు కార్యకర్తలతో ఈ నెల 11 నుండి మొదలయ్యే ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి, విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ప్రతి కార్యకర్త బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా బూత్ లెవల్ ఆఫీసర్లు (బిఎల్ఓఎస్ )తో సమన్వయం సాధించి, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో కొనసాగేందుకు కృషి చేయాలని, ఎలాంటి పరిస్థితుల్లోనూ ఒక్కరి ఓటు కూడా తొలగిపోకుండా అందరూ అందుబాటులో ఉండి తగు చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. అలాగే, ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు పరిశీలించడం, అవసరమైన డాక్యుమెంట్లు సేకరించడం, ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి బూత్ స్థాయిలో క్రమబద్ధమైన పర్యవేక్షణ ద్వారా పార్టీకి అనుకూలమైన వాతావరణం నెలకొల్పాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్క ఓటు పార్టీకి చాలా ముఖ్యం అని తెలియజేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గం కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, వివిధ డివిజన్ అధ్యక్షులు, పలువురు ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు మరియు బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగారక సంకష్టహర చతుర్దశి పురస్కరించుకొని శ్రీ సిద్ధి గణపతికి ప్రత్యేక పూజలు



పటాన్ చెరు (వాయిస్ టుడే) : ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో నేడు అంగారక సంకష్టహర చతుర్దశి మరియు మంగళవారం సందర్భంగా సిద్ధి గణపతికి ఉదయం విశేష పంచామృత అభిషేకం విశేష పూజలు సింధూర వరణంతో దర్శనమిస్తున్న వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అధికారులు నాయకులు పుర ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి భక్తులతో కిటకిటలాడిన సిద్ధి గణపతి దేవస్థానం ఉదయం నుండే సుమారు 30 వేల 50 వేల వరకు భక్తులు శ్రీ సిద్ధిగణపతిని దర్శించుకుని అన్నదానంలో పాల్గొని గణపతి కి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి కమిటీ సభ్యులు అర్చకులు సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకతతో సంక్షేమ పథకాల అమలు

**అభివృద్ధి..సంక్షేమమే మా తొలి ప్రాధాన్యత..**

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**226 మంది లబ్ధిదారులకు రెండు కోట్ల 26 లక్షల రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి..షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..**



పటాన్ చెరు (వాయిస్ టుడే) : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అందిస్తూ పూర్తి పారదర్శక పాలన అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్చెరు లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. రామచంద్రాపురం, పటాన్చెరు, అమీన్పూర్ రెవెన్యూ మండలాల పరిధిలోని 226 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అని విప్లవాత్మక పథకాన్ని పెట్టారని గుర్తు చేశారు. పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ ప్రజల ఆర్థిక అభ్యున్నతికి పాటుపడుతున్నట్లు తెలిపారు.. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సహోదర్ రెడ్డిని పరామర్శించిన కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు

హైదరాబాద్, మే 5: ప్రముఖ న్యాయవాది, తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన సహోదర్ రెడ్డికి ఇటీవల బైపాస్ శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రముఖులు ఆయనను పరామర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు మంగళవారం రాత్రి పార్టీ నాయకులతో కలిసి శాయంపేట హంటర్ రోడ్‌లోని మోక్షాస్ టెంపుల్ ట్రీలో ఉన్న సహోదర్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొద్దిసేపు ఇష్టాగోష్టిగా మాట్లాడి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, నన్నపనేని నరేంద్ర ఉన్నారు. సహోదర్ రెడ్డి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతుందని, ఆయన త్వరలోనే పూర్తిగా కోలుకుని ప్రజా జీవితంలో తిరిగి చురుకుగా పాల్గొంటున్నారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.





## పదోతరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య హవా

జూబ్లీహిల్స్.. మే 5 (వాయిస్ టుడే) : పదోతరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీ చైతన్య ఎస్.ఆర్.నగర్ విద్యార్థులు విజయ దుంధుబి మోగించారు. వందశాతం ఉత్తీర్ణత సాధించి జయకేతనం ఎగురవేశారు. సోమవారం ఎస్.ఆర్.నగర్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆల్ ఇండియా అకాడమిక్ కోఆర్డినేటర్ సురేష్, ఆర్.ఐ. హరికృష్ణ, జోనల్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ, ప్రిన్సిపల్ లావణ్య అభినందించారు. అధ్యాపకుల వ్యక్తిగత పర్యవేక్షణ, విద్యార్థుల నిరంతర కృషి, పట్టుదలతో పాటు తల్లిదండ్రుల సహకారమే ఈ విజయానికి కారణమని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ ఎస్.ఎస్.సి 2026లో 594 మార్కులతో గాయత్రి వెంకట అక్షర, 592 మార్కులతో రాయాన్సే అగ్రస్థానాల్లో నిలిచారు. అలాగే 590కు పైగా నలుగురు, 580కు పైగా 26 మంది, 570కు పైగా 47 మంది, 550కు పైగా 82 మంది, 500కు పైగా 127 మంది విద్యార్థులు మార్కులు సాధించినట్లు వెల్లడించారు. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.



## శ్రామిక శక్తి అవార్డు" అందుకున్న శరగడం నర్సింగరావుకు కాంగ్రెస్ నేతల అభినందనలు

కుత్బుల్లాపూర్ మే 5(వాయిస్ టుడే ): టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి శరగడం నర్సింగరావు "శ్రామిక శక్తి అవార్డు"లభించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ శ్రీ ఆర్. ప్రకాష్ గౌడ్ మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శరగడం నర్సింగరావు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శ్రీ హనుమంత్ రెడ్డి ఆయనకు శాలువా కప్పి సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కలిసిన కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మే 5(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సివిరేజ్ బోర్డ్ ఎండి అశోక్ రెడ్డి కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని గాజులరామారం, కొంపల్లి, జీడిమెట్ల మరియు దుండిగల్, నిజాంపేట్, చింతల్ సర్కిల్ ఉన్నటువంటి ప్రజానీకం ఎదుర్కొంటున్న త్రాగునీరు మరియు సివిరేజ్ పనులను సంబంధించిన సుమారు 50 కోట్ల రూపాయలకు సంబంధించిన సమగ్ర వివరాలతో కూడిన వినతి పత్రాన్ని అశోక్ రెడ్డి వారి కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ జోన్‌లోని ఆరు సర్కిల్లో హెచ్ ఎండబ్ల్యుఎస్ఎస్ బి ఆధ్వర్యంలో అసంపూర్తిగా ఉన్న పనులను చేయటంతో పాటు కొన్ని పనులు టెండర్ ప్రక్రియలో నిలిచిపోయాయని వాటిని వెనువెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి రేటెండర్ చేయించి పనులను పూర్తి చేయాలని, అదేవిధంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎలాంటి మంచి నీటి ఎద్దడి లేకుండా చూడాలని మరియులో ప్రెజర్ నీటి సమస్య లేకుండా చూడాలని అశోక్ రెడ్డి తెలియజేశారు అనంతరం జలమండలి ఎండి అశోక్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే సమగ్ర వివరాలతో ఇచ్చిన వినతి పత్రాన్ని పూర్తిగా పరిశీలించారు, వారు సంబంధిత అధికారులతో మాట్లాడి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయటంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుచ్చిరెడ్డి మరియు గుమస్తా మధుసూదన్,అంజి ముదిరాజ్, అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎస్సి ఫలితాల్లో సత్తా చాటిన నవ జ్యోతి స్కూల్ విద్యార్థులు

కుత్బుల్లాపూర్ మే 5(వాయిస్ టుడే): ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన ఐడిపిఎల్ నవ జ్యోతి హైస్కూల్ విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ ఇందిరా మేడం ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ పదవ తరగతి ఫలితాల్లో ఓం ప్రకాష్ జీనా, జోష్ణప్రియలు 587 మార్కులు సాధించగా 550 మార్కులు సాధించిన 71 మంది విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువే కాకుండా ఏ పనినైనా కష్టంగా కాకుండా ఇష్టంగా చేసినపుడే విజయం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఇంచార్జ్ కె. రామిరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఆదిత్య కృష్ణారెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
VOICE OF PRAJALU
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
బుధవారం 6 మే 2026




## పేదలకు నిత్యావసర సరుకుల పంపిణి

హైదరాబాద్, మే 05: ఆర్యవైశ్య సంఘం ఇసామియా బజార్ ఆధ్వర్యంలో చేయూత కార్యక్రమంలో భాగంగా మంగళవారం 29 మంది పేద ప్రజలకు నిత్యావసర వస్తువులు, ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్యవైశ్య సంఘం ఇసామియా బజార్ అధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్ గుప్తా అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కూన వెంకట గోపాల కృష్ణ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఆర్య వైశ్యులు తమకు తోచిన విధంగా పేదలకు ఆర్థిక సహాయం అందించేకు ముందుకు రావాలని కోరారు. తనవంతు సహాయంగా 30 మందికి బ్లాంకెట్స్ అందించనున్నట్లు ఆయన తెలిపారు. గాదె మహేష్, కొక్కొండ నిఖిలేష్, కొమ్మిశెట్టి అనిల్ కుమార్, విప్పల అనిల్ కుమార్, ఎర్రం లక్ష్మణ్, బెజ్జిగం శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.




## భరత్‌నగర్‌లో శుభ్రతపై అవగాహన సదస్సు

### – అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి

కూకట్ పల్లి : మే 5(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని భరత్ నగర్ కాలనీలో జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో శుభ్రత, సుందరీకరణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలనీని పరిశుభ్రంగా ఉంచేందుకు గార్బేజ్ సేకరణ విధానంపై ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటిలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా వర్గీకరించి రిక్షాలో వేయాలని సూచించారు. కాలనీ వాసులు సహకరించి తమ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వర్ రావు, సెక్రటరీ బాబు, ట్రెజరర్ నరేష్ కుమార్, సభ్యులు మధు, వాకర్ అసోసియేషన్ సభ్యులు బుచ్చిబాబు, రవీంద్ర, వెంకట్రావు, ఉమ, గీత, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట్‌లో దేవాలయ నూతన కమిటీ ఎంపిక

కూకట్ పల్లి : మే 5(వాయిస్ టుడే): మూసాపేట్ పరిధిలోని ఇందిరానగర్‌లో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి, శివ కన్యక పరమేశ్వరి సహిత దత్త సాయి అయ్యప్ప స్వామి దేవస్థానంలో దేవాలయ కమిటీ సభ్యులు, బస్తీ పెద్దలు సమావేశమై నూతన దేవాలయ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, సేవా కార్యక్రమాలపై చర్చించి బాధ్యతలను కొత్త కమిటీకి అప్పగించారు.

సలహాదారులు: జిల్లా రామ్మూర్తి, ఎం. ఐలయ్య, కురుమ బాశెట్టి నర్సింగ్ రావు, ఏ. రమేష్ గౌడ్. చైర్మన్: జిల్లా అనంతరావు, వైస్ చైర్మన్: జిల్లా బాబూరావు, ప్రధాన కార్యదర్శి: బాశెట్టి ప్రభాకర్ రావు, ఉపాధ్యక్షులు: గరిగె తుకారాం, కె. శ్రీనివాస్ (కేబుల్ శ్రీను), బి. రమేష్ గుప్తా, ఆర్. వెంకటేష్ గౌడ్, జిల్లా సంజీవ. కోశాధికారి: జిల్లా జీత్ రావు. కార్యదర్శులు: బిజ్జాల నరేష్ గుప్తా, జిల్లా కోటేశ్వర్ రావు, ఎ. అనంత్ రావు గౌడ్, జిల్లా వెంకటేష్, ఆర్గనైజర్ సెక్రటరీలు: ఎస్. పవన్ కుమార్ శర్మ, ఎస్. బాలకృష్ణ గౌడ్, నల్గొండ వెంకటేష్, కె. కుమార్ కురుమ, కల్చరల్ కార్యదర్శులు: బల్ల నారాయణ రావు, రెంటికోట వాసు, కార్యవర్గ సభ్యులు: విష్ణు ముదిరాజ్, జిల్లా శంకర్ రావు, ఈశ్వర్, మెండే శ్రీనివాస్ యాదవ్, ఎస్. సాయి కుమార్ గౌడ్, సి. రవి చారి, బంటి శివ. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసి, దేవాలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు.



## పైడిపల్లిలో గౌతమ్‌ను సత్కరించిన కేటీఆర్

### ప్రపంచ పారా అథ్లెటిక్స్‌లో రాణించిన యువకుడికి అభినందనలు

వరంగల్ రూరల్, మే 5(వాయిస్ టుడే): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే . టీ. రామ రావు మంగళవారం రాత్రి వరంగల్ రూరల్ మండలం పైడిపల్లిలోని పార్టీ నాయకుడు ఎల్లావుల కుమార్ యాదవ్ నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్--లలితా యాదవ్ దంపతుల కుమారుడు గౌతమ్‌ను కలుసుకుని ఆయన ప్రతిభను అభినందించారు. ప్రపంచ పారా అథ్లెటిక్స్ పోటీల్లో గౌతమ్ ప్రతిభా పాటవాలు చాటిచెప్పి ద్వితీయ స్థానాన్ని సాధించడం గర్వకారణమని కేటీఆర్ పేర్కొన్నారు. గౌతమ్ 2020లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడినప్పటికీ, అనంతరం పట్టుదలతో కోలుకుని క్రీడల్లో మళ్లీ రాణించడం అభినందనీయమని అన్నారు. గౌతమ్ ప్రమాదం తర్వాత కూడా నిస్సహాయతకు లోనుకాకుండా క్రమంగా కోలుకుని అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతూ పలు అంతర్జాతీయ వేదికల్లో ప్రతిభ కనబర్చారు. తన కృషితో బహుమతులు సాధించి యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా కేటీఆర్ గౌతమ్‌ను శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు , మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి , చల్ల ధర్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గీతం సైన్స్ కోర్సుల అడ్మిషన్ల కోసం మే 17న ప్రవేశ పరీక్ష

పటాన్ చెరు (వాయిస్ టుడే): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ సైన్స్ యూజీ, పీజీ కోర్సులలో ప్రవేశాల కోసం మే 17న గీతం అడ్మిషన్ టెస్ట్ (గాట్-2026, మూడో దశ)ను నిర్వహించనుంది. ఆసక్తి గల అభ్యర్థులు మే 14వ తేదీలోగా విశ్వవిద్యాలయ అధికారక పోర్టల్ ద్వారా తమ దరఖాస్తులను ఆన్ లైన్లో సమర్పించవచ్చని స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రెజా మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. యూజీసీ గుర్తింపుతో పాటు నాక్ ఏంం గ్రేడ్‌తో అక్రిడిటేషన్ పొందిన స్కూల్ ఆఫ్ సైన్స్ అంతర్ విభాగ విద్య, అధునాతన పరిశోధనలకు ఒక అగ్రగామి కేంద్రంగా ఆవిర్భవిం చిందన్నారు. ప్రపంచవ్యాప్త అనుభవం కలిగిన అనుభ వజ్ఞులైన అధ్యాపకుల మద్దతుతో, ఆవిష్కరణ, డీప్-టెక్ పరిశోధన, వ్యవస్థాపకతను ప్రోత్సహించే ఒక చైతన్య వంతమైన విద్య వాతావరణాన్ని స్కూల్ ఆఫ్ సైన్స్ అందిస్తోందని తెలిపారు.

ఈ స్కూల్ యూజీ స్థాయిలో నాలుగు సంవత్సరాల నిడివి గల బీఎస్సీ కోర్సులను అందిస్తోందన్నారు. బయో టెక్నాలజీ, కెమిస్ట్రీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్ లో (ఆనర్స్) కోర్సులతో పాటు, మేనేజ్‌మెంట్, సోషల్ సైన్సెస్, డేటా సైన్స్, క్వాంటం కంప్యూటింగ్ లో ఫ్లెక్సిబుల్ మైనర్ ఆప్షన్లు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు రెండు ప్రధాన వృత్తిపరమైన కోర్సులను కూడా అందజేస్తున్నామన్నారు. బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, కాగ్నిటివ్ సిస్టమ్స్ (మూడేళ్ల కోర్సు) కంప్యూటింగ్, కాగ్నిటివ్ సైన్సెస్ ను మిళితం చేసే బహుళ విషయక కోర్సని, ఇది కృత్రిమ మేధస్సు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో పరిశ్రమ డిమాండ్‌కు అనుగుణంగా రూపొందించినట్టు తెలిపారు. ఐదేళ్ల నిడివి గల బి-ఆప్టోమెట్రీ కోర్సును ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్ స్టిట్యూట్ సహకారంతో అందిస్తున్నామని, బలమైన క్లినికల్ శిక్షణ, ఉపాధి అవకాశాలతో నైపుణ్యం కలిగిన నేత్ర సంరక్షణ నిపుణులను తయారు చేస్తున్నామన్నారు.

ఇక, పీజీ స్థాయిలో, బయెటెక్నాలజీ, కెమిస్ట్రీ (అనలిటికల్, ఆర్గానిక్, ఫార్మాస్యూటికల్ స్పెషలైజేషన్లు), డేటా సైన్స్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫిజిక్స్ (మెటీరియల్ సైన్స్)లో రెండేళ్ల ఎమ్మెస్సీ కోర్సులను అందిస్తున్నట్టు తెలిపారు. ఫెలోషిప్ మద్దతుతో కూడిన ఫుల్-టైమ్ పీహెచ్.డీ. కోర్సులు కూడా పలు విభాగాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. భవిష్యత్తు-కేంద్రీకృత పాఠ్యప్రణాళికను డాక్టర్ రెజా వివరిస్తూ, ప్రపంచ పారిశ్రామిక అవసరాలను తీర్చడానికి డేటా సైన్స్, క్వాంటం సైన్స్ వంటి అధునాతన రంగాలను ఆయా కోర్సులలో పొందుపరిచామని తెలిపారు. విద్యార్థులు ప్రారంభ దశలోనే పరిశోధన అనుభవాన్ని, రెండో ఏడాది నుంచే ఇంటర్న్ షిప్, ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశ్రమ నిపుణులతో ముఖాముఖితో ప్రయోజనం పొందుతారన్నారు. ఐఐటీ, సీఎస్ఐఆర్, బాబా అణు పరిశోధనా సంస్థ, డీఆర్డీవో వంటి ప్రముఖ సంస్థలతో పాటు డాక్టర్ రెడ్డీస్, టీసీఎస్ వంటి పారిశ్రామిక దిగ్గజాలతో బలమైన సహకారాలను కొనసాగిస్తూ, పటిష్టమైన పరిశోధనా అవకాశాలను, ప్రాంగణ నియామకాలను అందిస్తున్నట్టు ఆయన వివరించారు. అలాగే ప్రతిభావంతులైన విద్యార్థులు ఉపకార వేతనాల (స్కాలర్ షిప్పులు)ను అందిస్తున్నామన్నారు. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలలో పొందిన చెల్లుబాటయ్యే స్కోరుతో నేరుగా మే 17న వ్యక్తిగత ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని తెలిపారు. దరఖాస్తులు, ఇతర వివరాల కోసం www.gitam.eduను సందర్శించాలని లేదా హెల్ప్ లైన్ 888 498 4000ను సంప్రదించాలని డాక్టర్ రెజా సూచించారు.

# సుందరగిరిలో వైభవంగా శ్రీవెంకటేశ్వర స్వామి రథోత్సవం

### భక్తి పారవశ్యంతో ఊరేగిన రథం - గోవింద నామస్మరణతో మారుమోగిన పురవీధులు



చిగురుమామిడి, మే 5 (వాయిస్ ఆఫ్ ప్రజలు): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి లో నిర్వహించిన శ్రీవెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ఉదయం వైభవంగా ముగిశాయి. ఈ ఉత్సవాలలో అత్యంత కీలక ఘట్టమైన రథోత్సవం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే భక్తిశ్రద్ధల నడుమ ప్రారంభమై ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఆలయ అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు, శేషం సుధీర్ ఆచార్యులు, నవీన్ ఆచార్యులు, సముద్రాల శ్రీనివాసచార్యులు స్వామివారి ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి రథంపై ప్రతిష్ఠించారు. అనంతరం డప్పు చప్పుళ్ల మధ్య, వేదమంత్రాల నాదం నడుమ రథాన్ని పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు రథోత్సవాన్ని దర్శించి తమ భక్తిని చాటుకున్నారు.

రథాన్ని తాడులతో లాగుతూ "ఏడుకొండలవాడా... వెంకటరమణా... గోవిందా... గోవిందా..." అంటూ భక్తులు నినాదాలు చేయడం గమనార్హం. రథోత్సవ సమయంలో స్వామివారిని దర్శించుకోవడం ద్వారా శుభఫలితాలు కలుగుతాయని విశ్వసించే భక్తులు గంటల తరబడి నిలబడి మొక్కులు చెల్లించుకున్నారు. కొంతమంది భక్తులు నెత్తిపై గంట్ర దీపాలతో, చేతుల్లో కాగడాలు పట్టుకుని విశేష భక్తి ప్రదర్శించారు. రథోత్సవానికి ముందు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారం రోజుల పాటు సాగిన బ్రహ్మోత్సవాలు భక్తుల విశేష స్పందనతో విజయవంతంగా ముగియడంతో ఆలయ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్సవాలను విజయవంతం చేయడంలో సహకరించిన భక్తులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. భక్తి, వైభవం, సంప్రదాయం---అన్నీ కలగలిపిన ఈ రథోత్సవం సుందరగిరి గ్రామాన్ని ఆధ్యాత్మిక క్షేత్రంగా మార్చింది. ఈ సందర్భంగా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ చోల్లేటి శంకరయ్య, సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి తదితరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని స్వామివారిని ప్రార్థించారు. భక్తులకు సేవగా టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో సుమారు రెండు వేల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొండపర్తి రాజకుమార్, కార్యనిర్వాహణాధికారి బూట్ల కవిత, గ్రామపంచాయతీ కార్యదర్శి గొల్లేని సంపత్, ధర్మకర్తల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఐక్యతే భవిష్యత్తు బలం

### సద్గురు మహదేవ్ స్వామీజీ





హనుమకొండ, మే 5: హిందూ సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లకు శాశ్వత పరిష్కారం ఐక్యతేనని, సనాతన ధర్మ విలువలను కాపాడుతూ.. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలంటే ప్రతి హిందువు సంఘటితమే భవిష్యత్తుకు బలమని ఆధ్యాత్మికవేత్త సద్గురు మహదేవ్ స్వామీజీ పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ లో కాసర్ల సురేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన హిందూ ధర్మ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. హిందూ ధర్మ సమ్మేళన సమితి – శ్రీనగర్ కాలనీ, ఇందిరానగర్ కాలనీ, రాఘవేంద్ర నగర్ కాలనీ ఫేజ్ – 1,2 కేయూ ఎంప్లాయిస్ కాలనీ బస్తీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తి, భవ్యతల సమ్మేళనంగా నిలిచింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన సద్గురు మహదేవ్ స్వామీజీకి, హిందూ ధర్మ సమ్మేళనం సమితి కమిటీ నాయకులు, కాలనీ వాసులు కరతాళ ధ్వనులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సద్గురు మహదేవ్ స్వామీజీ మాట్లాడుతూ.. హిందువుల ఐక్యతే భవిష్యత్తుకు బలమని స్పష్టం చేస్తూ, సనాతన ధర్మ విలువలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాల్సిన అవసరాన్ని ప్రాముఖ్యంగా ఉద్ఘాటించారు.

మహిళల పాత్ర, కుటుంబ బాంధవ్యాల పరిరక్షణ, ధర్మ సంరక్షణలో సమాజం తీసుకోవాల్సిన బాధ్యతలపై ప్రేరణాత్మకంగా మాట్లాడారు. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలంటే ఐక్యతే ప్రధాన మార్గమని హితవు పలికారు.దేశంలో హిందువులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం సంఘటిత హిందూ సమాజ ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. హిందూ ధర్మం, భారతదేశం విడదీయరాని తత్వాలని, ఒకటి ఆత్మ అయితే మరొకటి దేహమని అన్నారు. హిందూ ధర్మం గొప్పతనం "కలిసి బ్రతకడం -- బ్రతకనివ్వడం" అనే విలువలలో ప్రతిఫలిస్తుందని చెప్పారు. ఇతర మతాలను కూడా ఆదరించి, ఆశ్రయం ఇచ్చిన విశాల హృదయం హిందూ ధర్మానిదేనని పేర్కొన్నారు. అయితే కాలక్రమేణా ఆశ్రయం పొందిన వారే ఆక్రమణ ధోరణితో హిందువులపై దాడులు, మత మార్పిడులు చేపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవాలంటే హిందువులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా వనవాసి కళ్యాణ ఆశ్రమం, దక్షిణ మధ్య క్షేత్ర సంఘం కార్యదర్శి, ప్రధాన వక్త తాడేపల్లి శివరామకృష్ణ, ప్రముఖ జర్నలిస్టు ఆర్ వాయిస్ నవత తమ సందేశంలో ప్రపంచంలోనే అత్యున్నత కుటుంబ వ్యవస్థ, వైవాహిక సంప్రదాయాలు భారతదేశానికి ఉన్నప్పటికీ ప్రస్తుతం కుటుంబ విలువలు సవాళ్లను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి సంఘటిత హిందూ సమాజం కృషి చేయాల్సిన అవసరం ఉందని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అనంతరం వేలాదిగా తరలివంచిన



భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహ అధ్యక్షులు మందల రవీందర్ రెడ్డి, బండి నారాయణ, రేవూరి రాంరెడ్డి, వల్లాల రాజేశ్వరరావు, రావుల లక్ష్మారెడ్డి, దొంగరి శ్రీనివాస్, పబ్బతి ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాటి పెల్లి జనార్దన్ రెడ్డి, కోశాధికారి మరికంటి ధనరాజ్, ప్రధాన సలహాదారులు, సలహాదారులు, కార్యదర్శులు, జాగరణ సమితి నాయకులు, మహిళా మణులు, ఆయా కాలనీవాసులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఊకల్ సొసైటీ, నర్సంపేట మార్కెట్ యార్డు సందర్శించిన కేటీఆర్

## రైతుల సమస్యలపై ఆరా





ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావు (కేటీఆర్) మంగళవారం సాయంత్రం గీసుకొండ మండలం ఊకల్ రైతు సహకార పరపతి సొసైటీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మొక్కజొన్న రైతులతో ముచ్చటిస్తూ వారి సమస్యలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వివరాలు తెలుసుకున్నారు. మొక్కజొన్న పంటను వెంటనే కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. అదే రోజు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డును కూడా కేటీఆర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

మార్కెట్ యార్డు పరిస్థితులను పరిశీలించిన కేటీఆర్, రైతుల సమస్యలపై స్పందిస్తూ ప్రభుత్వాన్ని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



## యూరియా వాడకం తగ్గించాలి

### వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ శాంతి

నర్సాపూర్: హత్నూర మండల పరిధిలోని చింతల్ చెరువు రైతు వేదికలో ఆయా గ్రామాల రైతులతో వ్యవసాయ శాస్త్ర వేత్తలు మంగళవారం నాడు సమావేశమయ్యారు. ప్రతి పొలంలో పంట మార్పిడి చేయాలని సూచించారు. అంతే కాకుండా యూరియా వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువులను వాడినట్లయితే అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటదని వారు తెలిపారు. అదే విధంగా ప్రతి సంవత్సరం మట్టినమున సేకరించి పరీక్షలు చేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ గీత గుండ్లమాచునూర్ సర్పంచ్ బేగరి శ్రీహరీ ఉప సర్పంచ్ గునుకుంట్ల శంకర్ , చింతల్ చెరువు సర్పంచ్ మమత శివ , ఉపసర్పంచ్ అంబటి భాస్కర్ గారు, కొత్తగూడెం సర్పంచ్ మమత రమేష్ , నాగారం సర్పంచ్ వరాల వీరేశం , షర్కాన్ పల్లి సర్పంచ్ మన్నే లక్ష్మిశ్రీను మరియు ూాజూ డైరెక్టర్ అంబటి యాదయ్య ఏ.ఈ.ఓ.మనిషా ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు

## రూ. 2 లక్షల ఎల్ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 05: నిర్మల్ పట్టణం లోని శాస్త్రినగర్ కు చెందిన బిజ్జారపు శేషగిరిరాజుకు కు అనారోగ్య కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స నిమిత్తం రూ. 2 లక్షల సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి చెక్కును బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సదరు కుటుంబ సభ్యులకు అందజేశారు.

## నిర్మల్ జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం

### రైతుల ఆందోళనపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్ర ఆందోళన



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 05: నిర్మల్ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగడంపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. జిల్లాలో అకాల వర్షాల భయంతో రైతులు కల్లాల వద్ద పడిగాపులు కాస్తుంటే, అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని తెలంగాణ రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ జాయింట్ సెక్రటరీ, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**ప్రధాన డిమాండ్లు మరియు సమస్యలు**

కొనుగోళ్లలో జాప్యం:జిల్లా వ్యాప్తంగా 295 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పటివరకు కేవలం 168 కేంద్రాలను మాత్రమే ప్రారంభించింది. మిగిలిన 127 కేంద్రాలను వెంటనే ప్రారంభించి, రైతుల కష్టాలను తీర్చాలి. హమాలీల కొరత ఒ కూలీల సమస్య కొనుగోలు కేంద్రాలలో హమాలీల కొరత, కూలీ ధరల విషయంలో నెలకొన్న స్పష్టత లేకపోవడం వల్ల ధాన్యం సేకరణ ఆగిపోయింది. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. తేమ పేరుతో మోసాలు:తేమ శాతం పేరు చెప్పి అధికారుల తూకంలో జాప్యం చేయడం వల్ల ధాన్యం ఆరుబయట నిలిచిపోతుంది. అకాల వర్షాలు పడితే అన్నదాతలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ధాన్యం సేకరణ లక్ష్యం ప్రభుత్వం ప్రకటించిన 1.83 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని పూర్తి చేయడానికి యుద్ధప్రాతిపదికన కొనుగోళ్లు వేగవంతం చేయాలి. **ఎ ఎ పిహెచ్చరిక:** రైతుల కన్నీటిని ప్రభుత్వం అర్థం చేసుకోవాలని, కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించి ధాన్యం కొనుగోళ్లను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా వ్యాప్తంగా రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాము.



## దివంగత శంకర్ గౌడ్‌కు కేటీఆర్, బీఆర్ఎస్ నేతల ఘన నివాళులు

వరంగల్, మే 5: ఆర్టీసీ కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం జరిగిన సమ్మె నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ శంకర్ గౌడ్‌కు బీఆర్ఎస్ నేతలు ఘనంగా నివాళులర్పించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మంగళవారం సాయంత్రం వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్‌గౌడ్ నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. కేటీఆర్, రవిచంద్ర తదితర నాయకులు శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చెక్కును అందజేసి, భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఇటువంటి దుర్ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.



## అధిక లాభాల కోసం రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలి

### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 05: రైతులు అయిల్ ఫామ్ పంటను వేసి అధిక లాభాలు సాధించాలని లిఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్‌లి సూచించారు.మంగళవారం భైంసా లోని శ్రీ బంకెట్ హాల్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు వారోత్సవ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అయిల్ ఫామ్ పంట వేయాలని రైతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీని సద్వినియోగం చేసుకొని పంట వేయాల్సిందిగా సూచించారు.. నియోజకవర్గం లో ప్రస్తుతం 4200 ఎకరాల్లో రైతులు పంటను వేయడం జరిగిందన్నారు. పంట వేసినప్పటినుండి మూడు సంవత్సరాల వరకు అంతర పంటలు వేసుకోవచ్చాన్నారు. 20 వేల ఎకరాల వరకు వరకు పంట వేస్తె భవిష్యత్తు లో మన ప్రాంతం లో అయిల్ ఫామ్ ఇండస్ట్రీ వచ్చే అవకాశం ఉందన్నారు.. ఉపాధి హామీ పథకం లో రైతుల కోసం ఎన్నో స్కీమ్ లు ఉన్నాయని వాటిని వివరించాల్సిన బాధ్యత అధికారుల పై ఉందన్నారు. పంట మార్పిడి తో రైతులు లాభాల బాట పడతారని ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలని,రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడితే ప్రజల ఆరోగ్యాలకు ప్రమాదకరమన్నారు... అనంతరం కార్యక్రమం లో ఉత్తమ రైతులను సన్మానించారు.. అధికారులు అయిల్ ఫామ్ పంట పై ప్రెజెంటేషన్ ఇచ్చి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్థాళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ తుమోల్ల దత్తాత్రి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ బాలు నాయక్, ఎడిఎ లు వీణ శ్రీనివాస్ రాజు, ఉద్యానవన శాఖ అధికారి జావీద్ పాషా వ్యవసాయ శాఖ అధికారులు,, పలువురు సర్పంచ్ లు రైతులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నిర్మల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 05: నూతనంగా ఖానాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన గౌరవ నిర్మల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు ఖానాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ప్రమాదవశాత్తు మరియు ఆకస్మికంగా మృతి చెందినప్పుడు వారు చేసిన లైఫ్ ఇన్సూరెన్స్ డబ్బులు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా ఇన్సూరెన్స్ కంపెనీవారు కుటుంబ సభ్యులకు అందజేస్తారని అన్నారు అనంతరం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అధికారులకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నాయకులు నిమ్మల రమేష్ బొప్పారపు సత్యవతి గొర్రె గంగాధర్ మేష సతీష్ ,శేషాద్రి తదితరులు పాల్గొన్నరు.



## మామడ మండలంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 05: మామడ మండలంలోని దిమ్మదుర్తిమరియు లింగంపల్లి గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి మంగళవారం ఉదయం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు సంతృప్తికరమైన మద్దత్తు ధరను ఇచ్చి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కొంద్రు రాంరెడ్డి దిమ్మదుర్తి సర్పంచ్ అల్లెపు లక్ష్మణ్, మాజీ సర్పంచులు రత్నగౌడ్, రత్నయ్య, ఇందిరా క్రాంతి పథం సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.లింగంపల్లి సర్పంచ్ భీమా గంగన్న, ఉప సర్పంచ్ తవుడు సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ మాజీ ఏఎంసీ చైర్మెన్ కుటుంబాన్ని పరామర్శించిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 05: నిర్మల్ జిల్లా మామడ మండలం సాంగ్వి గ్రామంలో నిర్మల్ మాజీ ఏఎంసి చైర్మెన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కి. శే.శ్రీ ఏనుగు లింగ రెడ్డి ఇటీవలే మరణించారు విషయం తెలుసుకున్న నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఈరోజు వారి స్వగ్రామంలో లింగారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలన్నారు,లింగారెడ్డి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశారు . వారి మరణం బాధాకరం పార్టీ ,ప్రభుత్వం కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్ ను కలిసిన దివ్యాంగుల నిర్మల్ జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 05బీ నిర్మల్ జిల్లాకు నూతన కలెక్టర్ అయిన భవేశ్ మిశ్రా ని నిర్మల్ జిల్లా దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతన కలెక్టర్ అయిన భవేశ్ మిశ్రా కి పుష్ప గుచ్చం సమర్పించిన నిర్మల్ జిల్లాప్రధాన కార్యదర్శి సాక్ పెల్లి సురేందర్ నిర్మల్ జిల్లా దివ్యాంగులకు సంఘ భవనం ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరినారు. నిర్మల్ జిల్లాలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు నిర్మల్ నియోజకవర్గంలో దివ్యంగుల కు వచ్చిన స్కూటీలు పంపిణీ చేయాలని దివ్యాంగుల కొరకు సంఘభవనం ఏర్పాటు చేయాలని నిర్మల్ జిల్లా దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ని కోరడం జరిగింది. నిర్మల్ జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ దివ్యాంగుల నాయకులు సాక్ పెల్లి సురేందర్,ఇసక్ అలీ, సట్టి సాయన్న, ముత్యం, భగవాన్, సుధాకర్,సత్యనారాయణ, మరియు దివ్యంగుల పాల్గొన్నారు.

వాయిస్

హైదరాబాద్
బుధవారం 6 మే 2026



## ఘనంగా ఖాసీం మెగా ఫాన్స్ పుట్టిన రోజు వేడుకలు

పాల్వంచ : మే 5 వాయిస్ టుడే : పాల్వంచ పట్టణ కేంద్రం లోని కొమరం బీమ్ కార్యాలయం నందు మెగా ఫాన్స్ ఆధ్వర్యంలో ప్రముఖ కళాకారుడు. గాయకుడు,నవరస నాట్య మయుడు.ఖాసీం పుట్టిన రోజు వేసుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంకు ముఖ్య అధిదులుగా.మార్కుపేడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసు.కేటీపీఎస్ ఏడి శ్రీనివాసరావు. కొండా వెంకన్న, రోశయ్యాచౌదరి, పాల్గొని ఖాసీంను శాలువాలతో సత్కరించి.పుష్పగుచ్చశీ అందించారు,అనంతరం కేక్ కటింగ్ చేసి,శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్బంగా మెగా పఫాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఖాసీం మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులను ఆదుకోవాలనికోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని,అన్నారు. ప్రభుత్వం కళాకారులను. కళలను బ్రతికించాలని. మట్టిలోనుండి మాణిక్యం వెలికితీసినట్లుగా. ఎంతో మంది కళాకారులు తమ కళలను నెరవేరుకోలేక ఎందరో మగ్గిపోతున్నారని అన్నారు. అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వం తమ కళలను నేరవేర్చుకొనే అవకాశలు కల్పించాలని, కలలను ప్రోత్సహించాలని ఈ సందర్బంగా ప్రభుత్వం ను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న, జ్యోతి, బాషా, మౌలా, మెహబూబ్, సబితా, రవికుమారి, దుర్గా,రమ,దేవమని, శ్రీను,ప్రసాద్, వెంకటేశ్వరావు, జ్యగభూషణం, నాగరాజు. తదితరులు పాల్గొన్నారు.



## ఓపెన్ జిమ్ ఆధునికరణకు చర్యలు

తొర్రూరు, మే 5 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంలోని యతిరాజారావు పార్క్ ఆవరణలో ప్రజలు, వాకర్స్ సౌకర్యం కోసం ఉన్న ఓపెన్ జిమ్ పరికరాలను మరమ్మత్తు చేయించి , ఆధునీకరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తొర్రూర్ మున్సిపాలిటీ ఏడవ వార్డు కౌన్సిలర్ మాడుగుల భవానీ లత, పదవ వార్డ్ కౌన్సిలర్ ముద్ధసాని సురేష్ హామీ ఇచ్చారు. మంగళవారం యతిరాజారావు పార్క్ ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వాన మేరకు వారు పార్కును సందర్శించి పార్కులోని ఓపెన్ జిమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓపెన్ జిమ్ లో ఉన్న పరికరాలకు తోడుగా మరికొన్ని ఆధునిక పరికరాలు తెప్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు మున్సిపల్ సమావేశంలో తీర్మానం చేసి అనుమతి కూడా తీసుకోవడం జరిగిందన్నారు. ఓపెన్ జిమ్ ఆధునికరణకు సహకరించేందుకు ముందుకు వచ్చిన వార్డు కౌన్సిలర్లకు ఫ్రెండ్స్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కత్తి రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెరుమాళ్ళ రవి గౌడ్, జాయింట్ సెక్రెటరీ మంగమ్మ, తొర్రూర్ మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య, అసోసియేషన్ ప్రతినిధులు మాదాసు రాములు, చీకటి వెంకన్న, రాయిశెట్టి వెంకన్న, భాస్కర్ రెడ్డి, యాకూబ్ అలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వివిధ ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు**

**గజ మాలతో నరేందర్ రెడ్డిని సన్మానించిన కార్యకర్తలు**



కరీంనగర్, మే 05(వాయిస్ టుడే): సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కరీంనగర్ నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున కేక్ కటింగులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.నగరంలోని ఇందిరా చౌక్ లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.పలు ప్రాంతాల్లోని వాకర్స్ అసోసియేషన్లు పలు డివిజన్లలోని నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.భగత్ నగర్ లోని అయ్యప్ప గుడిలో హనుమాన్ దీక్ష స్వాములకు భిక్ష కార్యక్రమం చేపట్టారు,సివిల్ ఆసుపత్రిలో, వృద్ధాశ్రమంలో,మాతా శిశు ఆసుపత్రిలో అల్పాహారం మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. నాఖా చౌరస్తాలో క్రేన్ సహాయంతో నరేందర్ రెడ్డి ని గజ మాలతో సన్మానించి పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు.కరీంనగర్ రూరల్ మండలం మరియు కొత్తపల్లి మండలం లోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ మహిళలతో కలిసి ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పర్వతం మల్లేశం, బోట్ల శ్యామల కిరణ్,తాజద్దీన్,మడుపు మోహన్, కల్లేపల్లి బాలరాజు,ఖాదర్ షా,కొరివి అరుణ్ కుమార్,పెద్దిగారి తిరుపతి, కాంపెల్లి కీర్తి కుమార్,జక్కుల మల్లేశం, చాంద్,ఎట్టేపు వేణు,గుడిపాటి రమణ రెడ్డి,అస్తపురం రమేష్,పిట్టల రవి, షైనషా,రంగా నాయక్,మీరజ్, అశ్రఫ్,చెర్ల పద్మ,యనమల మంజుల, షబానా,ముల్కల కవిత,అస్తపురం తిరుమల, మహాలక్ష్మి పాల్గొన్నారు.

# మోదీ సభ కోసం కేంద్ర మంత్రి వాల్ రైటింగ్

**ఈనెల 10న పరేడ్ గ్రౌండ్ సభకు రావాలంటూ పిలుపు**

**జన సమీకరణపై పార్టీ నేతలతో భేటీ అయిన బండి సంజయ్,పాయల్ శంకర్**

**సభకు వచ్చే వారికి రవాణా,నీటి సౌకర్యం కల్పించాలని జిల్లా నేతలకు ఆదేశం**



కరీంనగర్, మే 05(వాయిస్ టుడే): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 10న హైదరాబాద్ రానున్న నేపథ్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించే బహిరంగ సభకు తరలిరావాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వినూత్న రీతిలో పిలుపునిచ్చారు.కరీంనగర్ చైతన్యపురిలోని తన నివాసం వద్ద గోడపై ఈ మేరకు వాల్ రైటింగ్ చేశారు.ప్రతి ఒక్క నాయకుడు, ప్రజాప్రతినిధిసహా కార్యకర్తలంతా తమ తమ డివిజన్లలో మోదీ సభ తేదీ,సమయం,ప్రాంతం తెలిసేలా వాల్ రైటింగ్ తోపాటు వినూత్న రీతిలో ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని కోరారు.ఆపరేషన్ సింధూర్ తరువాత మోదీ తొలిసారి హైదరాబాద్ వస్తున్నారని,ఈ నేపథ్యంలో లక్షలాది మందితో నిర్వహించే సభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేయాలని బీజేపీ కార్యకర్తలపై ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా సభకు తరలిరావాలని కోరారు.ముఖ్యంగా కరీంనగర్ జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించాలని జిల్లా పార్టీ నేతలకు సూచించారు.స్వచ్ఛందంగా తరలివచ్చే వారి కోసం రవాణా, కనీస సౌకర్యాలను ఏర్పాటు చేశామని, వాటిని వినియోగించుకోవాలని కోరారు.కరీంనగర్ లో జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు.బండి సంజయ్ తోపాటు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్,కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సునీల్ రావు,పార్టీ సీనియర్ నేతలు బాస సత్యనారాయణ, డీ.శంకర్,గుగ్గిళ్ల రమేశ్, రాష్ట్ర అధికార ప్రతినిధి జే.సంగప్ప, బోయినిపల్లి ప్రవీణ్ రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈనెల 10న ప్రధానమంత్రి నరేంద్రమోదీ మోదీ సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించే సభకు రానున్న నేపథ్యంలో బహిరంగ విజయవంతం,జన సమీకరణపై ఆయా నేతలతో పాయల శంకర్ చర్చించారు.ఈ సందర్భంగా బండి సంజయ్, పాయల శంకర్ మాట్లాడుతూ ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆపరేషన్ సింధూర్ తరువాత తొలిసారి రాష్ట్రానికి వస్తున్నారు.3వ సారి ప్రధాని పగ్గాలు చేపట్టిన తరువాత హైదరాబాద్ తొలిసారి రాబోతున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రతి బీజేపీ కార్యకర్త స్వచ్ఛందంగా తరలిరావాలి.కరీంనగర్ జిల్లా నుండి వేల సంఖ్యలో జన సమీకరణ చేద్దాం.వేలాది సంఖ్యలో ప్రజలను పరేడ్ మైదానానికి తరలిద్దాం.బీజేపీ నాయకులంతా తమ అనుచరులు,టీంతో తప్పనిసరిగా పరేడ్ మైదానానికి తరలి రావాలి. ప్రతి ఒక్కరూ మోదీ సభకు ఆహ్వానిస్తూ మీడియా,సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించాలి.మీ గ్రామాలు, వార్డులు, మండలాల పరిధిలో వాల్ రైటింగ్ రాయించండి.సభకు హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్న వారికి తగిన రవాణా,భోజన సౌకర్యాలు కల్పించాలి.మోదీ సభ సక్సెస్ తో రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ విజయం తథ్యమనే సంకేతాలు పంపుదాం అన్నారు.



## మున్నూరు కాపు సంఘ ఆధ్వర్యంలో ఘనంగా సత్తు మల్లేష్ జన్మదిన వేడుకలు

కరీంనగర్, మే 05(వాయిస్ టుడే): మున్నూరు కాపు సమాజానికి చెందిన ముద్దుబిడ్డ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ జన్మదిన వేడుకలు కరీంనగర్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు.మున్నూరు కాపు సంఘం కరీంనగర్,చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జి మడ్లపల్లి శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామడుగు మండల అధ్యక్షుడు పూదరి తిరుపతి పటేల్,మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ పటేల్,కార్యదర్శి వెంకటరమణ పటేల్ పాల్గొని డా.సత్తు మల్లేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తు మల్లేష్ మున్నూరు కాపు సమాజ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ,విద్యా రంగంలో విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ప్రజలకు జ్ఞాన వనరులు చేరువ చేయడంలో ఆయన పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు.సమాజ ఐక్యత, అభివృద్ధి కోసం ఆయన తీసుకుంటున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయమని,భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మధు పటేల్, సుగుణాకర్ పటేల్,బండి రఘు పటేల్,సుమ పటేల్,శేఖర్ పటేల్, మాజీ ఉప సర్పంచ్ వెంకన్న, చొప్పదండి మున్నూరు కాపు సంఘం మండలం ప్రధాన కార్యదర్శి అమీర్ శెట్టి వెంకటేష్,సంఘం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ముప్పిడి సునీల్ పటేల్,కొత్తపెల్లి మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ పటేల్, జొన్నల రవికుమార్ పటేల్ పాల్గొన్నారు.



## రూ.కోటితో 17 ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు

**నాల్కో సహకారంతో జిమ్ లను ఏర్పాటు చేసిన మలయప్ప ఫౌండేషన్**

**దుర్శేడు, కిసాన్ నగర్ లో ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

కరీంనగర్, మే 05(వాయిస్ టుడే): ప్రధానమంత్రి నరేంద్రమోదీ "ఫిట్ ఇండియా' నినాదాన్ని పురస్కరించుకుని కరీంనగర్ ప్రజలకు ఓపెన్ జిమ్ లు అందుబాటులోకి వచ్చాయి.దాదాపు కోటి రూపాయల వ్యయంతో 17 డివిజన్లలో ఓపెన్ జిమ్ లను ఏర్పాటవుతున్నాయి. నాల్కో సంస్థ అందిస్తున్న సీఎస్సార్ నిధుల సహకారంతో మలయప్ప ఫౌండేషన్ నిర్వాహకులు ఈ ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేస్తున్నరు. అందులో భాగంగా నగరంలోని కిసాన్ నగర్ అంబేద్కర్ యూత్ క్లబ్ సమీపంలో,దుర్శేడులో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ఓపెన్ జిమ్ లను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు.కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప,స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఆయా ఓపెన్ జిమ్ లను కేంద్ర మంత్రి ప్రారంభించారు.కేంద్ర మంత్రి సహకారంతో పూర్తిగా ప్రైవేట్ సంస్థలు అందిస్తున్న సీఎస్సార్ నిధులతోనే ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసినట్లు మలయప్ప ఫౌండేషన్ డైరెక్టర్లు డాక్టర్ గడ్డం అరుంజయ్,గడ్డం అనూష తెలిపారు. నిత్యం ఉరుకులు పరుగులతో ఉద్యోగాల్లో బిజీగా ఉంటూ శారీరక ఫిట్ నెస్ ను కోల్పోతున్న వారికి ఈ ఓపెన్ జిమ్ లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కరీంనగరలో మొత్తం 17 డివిజన్లలో వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.కరీంనగర్ ప్రజలంతా ఈ ఓపెన్ జిమ్ లను ఉపయోగించుకుని శారీరక ధ్రుఢత్వాన్ని పెంచుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిరాధార ఆరోపణలు

**కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఫిర్యాదు**



కరీంనగర్, మే 05(వాయిస్ టుడే): ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కె.టి. రామారావు చేసిన అనుచిత,నిరాధార ఆరోపణలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో టూ టౌన్ లో ఫిర్యాదు చేశారు.కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు,26వ డివిజన్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో 04-05-2026 రోజున కరీంనగర్‌లో నిర్వహించిన పత్రికా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ జ్యువెలరీ దుకాణం దోపిడీ ఘటనను ప్రస్తావిస్తూ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు.గతంలో చంచల్‌గూడ జైలులో కొన్ని రోజులు ఉన్న ముఖ్యమంత్రి తన అనుచరులను పంపి కరీంనగర్‌లో దోపిడీ చేయించారు అంటూ ముఖ్యమంత్రిని బందిపోటు దొంగలతో పోలుస్తూ కేటీఆర్ బహిరంగంగా వ్యాఖ్యానించారని ఫిర్యాదులో తెలిపారు.ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తిపై ఎటువంటి ఆధారాలు లేకుండా నేరస్తులతో సంబంధాలు అంటగడుతూ,దోపిడీ చేయించారని నిరాధార ఆరోపణలు చేయడం భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 356,353 ప్రకారం నేరమని స్పష్టం చేశారు.ఇది ప్రజల్లో సీఎం గారి పట్ల, ప్రభుత్వం పట్ల,పోలీసు వ్యవస్థ పట్ల అపనమ్మకం కలిగించే కుట్రపూరిత చర్య అని మండిపడ్డారు. రాజకీయ విమర్శలు చేయవచ్చు కానీ వ్యక్తిగతంగా దూషిస్తూ,ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్ఠకు భంగం కలిగించేలా అబద్ధపు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. అధికారం కోల్పోయిన అక్కసుతో బీఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తెలిపారు.కావున ముఖ్యమంత్రిపై అబద్ధపు ఆరోపణలు చేసిన మాజీ మంత్రి కె.టి. రామారావుపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి,విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు ఆయన వెల్లడించారు.అలాగే చంచల్‌గూడ జైలులో ఉన్న నేరస్తులతో కేటీఆర్‌కు గల సంబంధాలపై కూడా విచారణ జరిపించాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోఎండి తాజుద్దీన్,భాస్కర్ నాయక్, పడిశెట్టి భూమయ్య,మహమ్మద్ ఇమ్రాన్, కంకణాల అనిల్,షుకూర్, ఆసిఫ్, ఇమ్రాన్ ఘని,అబ్దుల్ రెహమాన్, జక్కుల మల్లేశం,కుంభాల రాజకుమార్,సుదర్శన్ రెడ్డి,నిహాల్ అహ్మద్,శంకర్ పాల్గొన్నారు.



## జాతీయ ఉపాధి హామీ నిధులతో కమాన్‌పూర్‌లో సీసీ రోడ్డు పనులకు శ్రీకారాం

**20 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్**

కరీంనగర్ రూరల్,మే 05 (వాయిస్ టుడే): కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొత్తపల్లి మండలంలోని కమాన్ పూర్ గ్రామంలో రూ.20 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత ఆరేళ్లుగా వందల కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు బండి సంజ య్ చెప్పారు.ఈసారి సైతం తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నిధులు మంజూరయ్యాయని,వాటితో సీసీ రోడ్లతోపాటు ఇతర అభివృద్ధి పనులకు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంలో భాగంగా మంజూరైన పనిముట్లను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగలకు రాష్ట్ర ముఖ్యమంత్రికి లింకు పెడతావా..? : మంత్రి అడ్లూరి

## తీరు మార్చుకోకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు గట్టి బుద్ధి చెప్తారు

## కరీంనగర్‌లో పీఎంజే జువెల్లరీ బాధితులను పరామర్శించిన మంత్రి అడ్లూరి



కరీంనగర్,మే 05(వాయిస్ టుడే): బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేదంటే రాష్ట్రంలోని 33 జిల్లాల కాంగ్రెస్ కార్యకర్తల నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హెచ్చరించారు. కరీంనగర్ లో పీఎంజే జ్యువెల్లరీ షాప్ లో ఆదివారం జరిగిన సంఘటనలు గాయపడ్డ బాధితులను కరీంనగర్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో మంత్రి అడ్లూరి మంగళవారం పరామర్శించారు.అనంతరం కరీంనగర్ లోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూకరీంనగర్ జువెల్లరీ షాప్‌లో జరిగిన దొంగతనం కాల్పుల ఘటన దురాదృష్ట కరమని మంత్రి అడ్లూరి అన్నారు.అంతర్రాష్ట్ర దొంగల ముఠా రెక్కీ నిర్వహించి పక్కా ప్రణాళిక ప్రకారం దొంగతనం చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలిందని మంత్రి వివరించారు. కరీంనగర్ దొంగతనం కేసులో నిందితులను పట్టుకోవడానికి 15 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, నేరస్తులను పట్టుకోవడానికి ఇతర రాష్ట్రాల పోలీసుల సహకారం తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. బాధితుల పరామర్శ పేరుతో కరీంనగర్ కు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నోటికి వచ్చిన విధంగా మాట్లాడారని మంత్రి మండిపడ్డారు. అంతర్రాష్ట్ర దొంగలను రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రితో పరిచయం ఉందని కేటీఆర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.2014 నుండి 2023 వరకు అధికారంలో ఉన్న టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్న సమయంలో జరిగిన దోపిడీలు,దొంగతనాలు, హత్యలకు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత వహిస్తాడా అని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు. అధికారంలో ఉన్న సమయంలో కేటీఆర్ అక్రమంగా సంపాదించుకొని జన్వాడాలో ఫామ్ హౌస్ నిర్మాణం చేసుకొని విలాసవంతమైన జీవితం గడుపుతున్న విషయాన్ని తెలంగాణ ప్రజలకు చూపించాలని నాటి పీసీసీ అధ్యక్షులుగా ఉన్న రేవంత్ రెడ్డి డ్రోన్ కెమెరా ద్వారా ఫామ్ హౌస్ చిత్రీకరణ చేస్తే నాటి ప్రభుత్వం రేవంత్ రెడ్డిపై అక్రమ కేసు బనాయించి చెంచల్ గుడా జైలుకి పంపించారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అక్రమ కేసులో అరెస్టు చేసి జైలుకు పంపిన టీఆర్ఎస్ నాయకులు నేడు అంతర్రాష్ట్ర దొంగలకు ముఖ్యమంత్రికి సంబంధాలు ఉన్నాయని మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జువెల్లరీ దాడి ఘటనలో గాయపడిన వారిని పరామర్శించడానికి కాంగ్రెస్ నాయకులు రాలేదని కేటీఆర్ చేసిన ఆరోపణ లు ఎలాంటి వాస్తవం లేదని మంత్రి అన్నారు.సంఘటన జరిగిన రోజు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,వెలిచాల రాజేందర్ రావు తదితరులు పరామర్శించారని మంత్రి గుర్తు చేశారు.బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మంథనిలో జరిగిన జంట హత్యల ఘటనలో ఇద్దరు న్యాయవాదులు మరణిస్తే నాడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు ఎందుకు బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదని మంత్రి ప్రశ్నించారు. చనిపోయిన వ్యక్తి మరణ వాంగ్మూలంలో సైతం బీఆర్ఎస్ నాయకులకు తమ హత్యకు సంబంధం ఉందని చెప్పినప్పటికీ నాడు ప్రభుత్వంలో ఉన్న కేటీఆర్ ఎందుకు పట్టించుకోలేదని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నేరెళ్ల దళితులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగిస్తే ఎందుకు నేటికీ కేటీఆర్ నోరు మెదప లేదని మంత్రి అడ్లూరి అన్నారు. కొండగట్టు బస్సు ప్రమాదంలో 62 మంది మరణిస్తే బాధితులను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు పరామర్శించలేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో ఎక్కడ ఎలాంటి దురాదృష్ట సంఘటన జరిగిన ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సహాయక చర్యలు అందించడంలో ముందుంటున్నారని మంత్రి తెలిపారు.కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం మానుకొని కాళేశ్వరం కేసులో సీబీఐ ద్వారా కేసీఆర్ కు నోటీసులు ఇప్పించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎన్నికల ఫలితాలపై స్పందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు.సినీ నటుడిగా రాణించి పార్టీ ప్రారంభించిన ఎనిమిది నెలల్లోనే ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఎన్నికైన ఎన్టీ రామారావుకు సైతం ఓటమి తప్పలేదని గుర్తు చేశారు. దేశంలో అత్యంత ప్రమాదకరమైన పార్టీ బీజేపీ అని దళితులు, బీసీల రిజర్వేషన్లను ఎత్తివేయడానికి బీజేపీ కుట్ర చేస్తుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. కరీంనగర్ జ్యువెల్లరీ నిందితులను త్వరలోనే పట్టుకొని చట్టపరంగా శిక్షిస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్య క్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,వైద్యుల అంజన్ కుమార్, వెలిచాల రాజేందర్ రావు,నాయకులు పాల్గొన్నారు.



## కమ్యూనిస్టులు ఏకం కావాలి

### సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి

కరీంనగర్,మే05(వాయిస్ టుడే): దేశంలో రాజకీయంగా ఎదగాలంటే మళ్లీ కమ్యూనిస్టు పార్టీలు ఏకం కావాలని సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడిన చాడ వెంకటరెడ్డి తాజా రాజకీయాలపై స్పందించారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల ఫలితాలను చూస్తే ప్రభుత్వ వ్యతిరేక ఓటు పని చేసిందనేది స్పష్టమైందన్నారు.వామపక్షాలకు ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడ్డదనేది వాస్తవమని,కానీ కమ్యూనిస్టు సిద్ధాంతం అజేయమైందన్నారు. ఏదిఏమైనా ఓట్ల రాజకీయ ప్రక్రియలో ఆటుపోట్లు సహజమని వాటిని ఎదుర్కొని మళ్లీ పుంజుకునేందుకు క్రుషి జరుగాలన్నారు.అందుకు తగిన చర్చలు సాగుతాయన్నారు. ప్రపంచీకరణ,సరళీకరణ, ప్రైవేటికరణ విధానాలతో పెట్టుబడి దారుల ఆస్తులు ఓవైపు పెరుగుతూ పోతుంటే పేదవాడు మరింత పేదవాడుగా మారుతున్నాడని అన్నారు.ఈ సందర్భంలో వామపక్ష శక్తులు,అభ్యుదయ వాదులు, ప్రజాతంత్ర వాదులు ఒక వేదిక పైకి రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనాలి.అకాల వర్షాల నేపథ్యంలో ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం కండ్ల ముందే నీటి పాలవుతుందని ఈ పరిస్థితిల్లో రాష్ట్ర ప్రభుత్వం తడిసిన దాన్యాన్ని, మక్కలను కొనుగోలు చేయాలని చాడ వెంకటరెడ్డి కోరారు.పంట నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందజేయాలన్నారు.గత ప్రభుత్వం ఎకరానికి పది వేలు ఇస్తామని చెప్పి ఇయ్యలే. కనీసం ఈ ప్రభుత్వమైన పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు.ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్,వి.ఎస్.బోస్,జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,నాయకులు యూసఫ్,బాల్ రాజ్,టేకు మల్ల సమ్మయ్య,నరసింహ,ప్రవీణ్, కరుణ,బుచ్చన్న యాదవ్ ఉన్నారు.

## ఘనంగా హనుమాన్ శోభయాత్ర


### శోభయాత్రను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్



జమ్మికుంట మే 5 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణ పరిధిలో శంకర్ నందన గార్డెన్స్ నుండి ప్రారంభమైన హనుమాన్ శోభాయాత్రను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో హిందూ సేవాసమితి, బ్రదర్స్ టీమ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శోభాయాత్ర ద్వారా శ్రీ హనుమాన్ దేవుని ఆశీర్వాదంతో జమ్మికుంట పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ హనుమాన్ శోభాయాత్రలో హనుమాన్ భక్తులు, హిందూ బంధువులు యువకులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సి ఐ, ఎస్ ఐ లు, హనుమాన్ భక్తులు, హిందూ బంధువులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యం మహిళలకు ప్రభుత్వం చేయూత

## అదనపు కలెక్టర్ అరుణశ్రీ



పెద్దపల్లి జిల్లా: మే. 5 (వాయిస్ టుడే) గోదావరిఖని: మహిళలు తాము ఎంచుకున్న రంగంలో ఎదిగేందుకు ఆ రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ తమ నైపుణ్యాశీ పెంపొందించుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సమస్త కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. విధ్యార్థుల యూనిఫామ్ కుట్టడంలో నైపుణ్యం పెంపొందించడానికి మెప్మా , ఎ పి ప్రొడక్టివిటీ కౌన్సిల్ సంయుక్త ఆద్వర్యంలో జమ్మికుంట లో నిర్వహించిన శిక్షణా కేంద్రంలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న యాభయ్ మంది స్వశక్తి మహిళలకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళ వారం నిర్వహించిన కార్యక్రమంలో ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ. టైలరింగ్ వృత్తిలో ఉన్న మహిళలను గుర్తించి వృత్తి నైపుణ్యం మెరుగుపరచడానికి ఈ శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు . శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు యూనిఫామ్ కుట్టడానికి ఆర్డర్ ఇవ్వడంలో ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అర్హత ఉన్న స్వశక్తి మహిళలు వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవడానికి అవసరమైన సహకారం మెప్మా ఆద్వర్యంలో ఉచితంగా అందిస్తామని అన్నారు, కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రామగుండం నగర పాలక సంస్థ సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లతో పాటు ఎ పి ప్రొడక్టివిటీ కౌన్సిల్ కో ఆర్డినేటర్ శరత్ కుమార్ పాల్గొన్నారు.



## జిల్లా పరిధిలో బ్యాంకు ఏటైంలో తనిఖీలు

పెద్దపెల్లి జిల్లా: మే 5 (వాయిస్ టుడే) గోదావరిఖని: బ్యాంకులు, ఏటీఎంలలో భద్రత కట్టుదిట్టం -- అనుమానితులపై ప్రత్యేక నిఘా గోదావరిఖని: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని బ్యాంకులు మరియు ఏటీఎం కేంద్రాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించబడినట్లు గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ తెలిపారు. ఆయన పర్యవేక్షణలో గోదావరిఖని ,రామగుండం సర్కిల్,మంథని సర్కిల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ బ్యాంకులు,ఏటీఎం కేంద్రాల్లో పోలీస్ అధికారులు తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీలలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, అఫ్జలోద్దీన్, టు టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు,మంథని సీఐ రాజు,రామగుండం సీఐ కృష్ణకుమార్‌లు, మరియు ఎస్ఐలు పాల్గొన్నారు.

తనిఖీల సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి వారి వివరాలను సేకరించారు. నేర నియంత్రణలో భాగంగా బ్యాంకులు మరియు ఏటీఎం కేంద్రాల్లో అలారం వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో పరిశీలించాలని,హై రిజ ల్యూషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని సూచించారు.సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను కూడా పరిశీలించారు. ఏదైనా నేరం జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా నిందితులను సులభంగా గుర్తించవచ్చని, అలాగే అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడానికి వీటి ఉపయోగం ఎంతో ఉంటుందని పోలీస్ అధికారులు బ్యాంకు నిర్వాహకులకు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, బ్యాంకుల భద్రత కోసం సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు, సరిపడా లైటింగ్, సెక్యూరిటీ గార్డుల ఏర్పాటు వంటి భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. బ్యాంకు ఆవరణ మొత్తం కవరయ్యేలా కెమెరాలు ఏర్పాటు చేయాలని,స్ట్రాంగ్ రూమ్ భద్రతను కచ్చితంగా పాటించాలని తెలిపారు. అలాగే బ్యాంకులకు వచ్చే కస్టమర్లలో ఎవరైనా అనుమానాస్పదంగా ఎక్కువసేపు ఉన్నట్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.బ్యాంకు నుండి నగదు ఉపసంహరించుకుని వెళ్లే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా కస్టమర్లకు అవగాహన కల్పించాలని బ్యాంకు అధికారులకు సూచించారు.



## స్వంత ఇంటి కల నిరుపేదలకు వరం

### ఏ ఏం సి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్

బోయినపల్లి మే 5 (వాయిస్ టుడే ప్రతినిధి): స్వంతింటి కల నిరుపేదలకు వరం అని బోయినపల్లి ఏ ఏం సి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం గుండన్నపల్లి లో నల్లాల మధు అంజలి దంపతులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లో భాగంగా ఇంటిని నిర్మించుకోనీ గృహ ప్రవేశం చేయగా సర్పంచ్ కొప్పుల లావణ్య నగేష్ లతో కలిసి ఏ ఏం సి చైర్మన్ గృహ ప్రవేశం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టించే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మర్లపేట సర్పంచ్ భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి ,ఏఎంసి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, నాయకులు పిట్టల రమేష్,కొలువుల ప్రవీణ్ లు ఉన్నారు.



## ప్రతిభావంతులైన పేద విద్యార్థుల చేయూత కోసం 'కపిల్ విద్యా వారధి' (సంక్షేమ ట్రస్ట్)

### దరఖాస్తుకు ఆఖరు తేది మే 15 , 20న అర్హత పరీక్ష

కరీంనగర్,మే 05(వాయిస్ టుడే); పదో తరగతి పూర్తి చేసుకుని, ఆర్థిక ఇబ్బందుల వల్ల పై చదువులకు దూరమవుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను ఆదుకోవడానికి చేయూతనందించడానికి "కపిల్ విద్యా వారధి" (సంక్షేమ ట్రస్ట్) ముందుకొచ్చింది.పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలల్లో ( 2025-26) విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించి ,520 మార్కులు సాధించిన విద్యార్థులు తమకు ఇష్టమైన రంగంలో స్థిరపడే వరకు అయ్యే ఖర్చులతో పాటు,వారికి మానసిక ధైర్యాన్ని,నైపుణ్యాన్ని అందించడమే కపిల్ విద్యా వారధి సంక్షేమ ట్రస్ట్ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ పథకం కింద లబ్ధి పొందాలనుకునే విద్యార్థులకు కరీంనగర్లోని సరస్వతి శిశు మందిర్లో మే 20 న అర్హత పరీక్ష ఉదయం 10గంటల నుండి 12 గంటల వరకు ఉంటుందని తెలిపారు. అర్హత పరీక్ష పదో తరగతి సిలబస్ (గణితం, ఫిజికల్ సైన్స్, బయోసైన్స్ a ఇంగ్లీష్) ఆధారంగా ప్రశ్నపత్రం కేవలం ఇంగ్లీష్ మీడియంలోనే ఉంటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు లేని వారు,సింగిల్ పేరెంట్ పిల్లలుఆర్థికంగా వెనుకబడిన వారికి ప్రాధాన్యత ఉంటుందని, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్,నిర్మల్,మంచిర్యాల, వరంగల్ (వరంగల్ అర్బన్), హన్మకొండ (వరంగల్ రూరల్), జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ, ములుగు, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి,అర్హతా పరీక్ష రాయడానికి అర్హులు అని తెలిపారు. www.kapilvidyavaradhi.org ఆసక్తి గల విద్యార్థులు మే 15 లోపు వెబ్‌సైట్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని,మరిన్ని వివరాలకు అప్పిడి రాజిరెడ్డి98485 26865 గీకురు శ్రీనివాస్ 99854 82292 లను చరవాణి నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

వాయిస్
హైదరాబాద్
బుధవారం 6 మే 2026



## స్మార్ట్ సిటీ బోర్డు సమావేశంలో పాల్గొన్న మేయర్ కోలగని శ్రీనివాస్

కరీంనగర్,మే 05 (వాయిస్ టుడే): హైదరాబాదులో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ అధ్యక్షతన జరిగిన కరీంనగర్ స్మార్ట్ సిటీ ఎస్ పి వి బోర్డు సమావేశంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.మొట్ట మొదటి సారిగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ డాక్టర్ టి.కె శ్రీదేవిని కలిసి పూలమొక్క అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధుల కింద ?70 కోట్లతో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను బోర్డు ఆమోదించిందన్నారు.ఈ నిధులతో నగరంలో మల్టీపర్పస్ పార్కింగ్ వ్యవస్థ మరియు పలు ప్రాంతాల్లో వరద కాలువ సమస్యల నివారణకు చేపట్టే పనులను ప్రతిపాదించామని పేర్కొన్నారు. అలాగే అర్బన్ చాలెంజ్ ఫండ్ యు సి ఎఫ్ కేంద్ర ప్రభుత్వ స్కీం ద్వారా చేపట్టే వివిధ అభివృద్ధి పనులు, విధివిధానాలపై చర్చించడం జరిగిందని తెలిపారు.సమావేశంలో జిల్లా కలెక్టర్,నగరపాలక సంస్థ కమిషనర్,సీపీ,ఇంజినీర్-ఇన్-చీఫ్, డిటిపిసి కార్పొరేషన్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ భద్రత అవగాహన

జమ్మికుంట మే 5 (వాయిస్ టుడే): జమ్మికుంట సబ్‌డివిజన్ పరిధిలో విద్యుత్ భద్రతా వారోత్సవాల సందర్భంగా జమ్మికుంట సబ్‌డివిజన్ పరిధిలో ఓ అండ్ ఎం సిబ్బంది మరియు వినియోగదారులకు విద్యుత్ భద్రత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా నియమాలు, సరైన విధానాల గురించి విస్తృతంగా వివరించారు. ముఖ్యంగా లైన్ క్లియరెన్స్ (రాజ), పర్మిట్ టు వర్క్ (రుబౌ), వ్యక్తిగత రక్షణ పరికరాల (రాజు) వినియోగం, సరైన ఎర్తింగ్, ఫీడర్ ఐసోలేషన్ వంటి అంశాలపై సిబ్బందికి సూచనలు ఇవ్వబడ్డాయి. అలాగే వినియోగదారులకు ఇంటి వైరింగ్ సురక్షితంగా ఉండేలా చూసుకోవడం, తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకకపోవడం, కిందకు వాలిన తీగలకు దగ్గరగా వెళ్లకపోవడం వంటి భద్రతా సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓ అండ్ ఎం సిబ్బంది, వినియోగదారులు, సబ్ ఇంజనీర్స్, విద్యుత్ ఏ ఈ లు మరియు ఏ డి ఈ, డివిజనల్ ఇంజినీర్ లు పాల్గొన్నారు.



## ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం, మే 5 (వాయిస్ టుడే): నెలవారి తనిఖీల్లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌లి గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.



## అక్రిడేషన్ల జారీ ప్రక్రియను పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ కు డబ్ల్యూజేఐ విజ్ఞప్తి

ఖమ్మం, మే 5 ( వాయిస్ టుడే ): కొత్త అక్రిడేషన్ల జారీ ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా త్వరిత గతిన పూర్తి చేయాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకరను కోరారు. మంగళవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో కలెక్టర్ ను కలిసిన యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్ రావు), జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కోకన్వీనర్లు ఎం.ఏ అన్సార్ పాషా, అమరనేని రామకృష్ణ, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు జాబిశెట్టి కుటుంబ రావు, ఏనిగండ్ల శ్రీనివాస రావు తదితరులు గత కొన్నేళ్లుగా కొత్త అక్రిడేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న జర్నలిస్టులు నిరాశ చెందకుండా కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, వర్కింగ్ జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చూడాలని కోరారు.డబ్ల్యూజేఐ ప్రతినిధుల విజ్ఞప్తికి స్పందించిన కలెక్టర్ టి.ఎస్. దివాకర, రెండు రోజులు ఆలస్యమైనా ప్రశాంతంగా అక్రిడేషన్ల జారీ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# త్రాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ఖమ్మం, మే-05( వాయిస్ టుడే): త్రాగునీటి సరఫరాపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమన్వయం ఉండాలని, ఫీల్డ్ స్థాయిలో అవసరమైన సమన్వయం చేసి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. పీక్ సమ్మర్ సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా ఫీల్డ్‌లోనే ఉండి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించాలని, ఎంపీడీఓలు, ఎంపీఓలు క్రమం తప్పకుండా ఫీల్డ్ విజిట్లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాసేవలో స్పందన అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. త్రాగునీటి సమస్యలు కేవలం ఆర్డబ్ల్యూఎస్ శాఖకు మాత్రమే సంబంధించినవి కావని, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు కూడా బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో మే నెలలో త్రాగునీటి సమస్యలు తలెత్తే అవకాశముండటంతో ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పైప్‌లైన్ లీకేజీలు, నష్టాలను వెంటనే పరిష్కరించాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే తెలియజేయాలని సూచించారు. రోడ్డు పనుల సమయంలో పైప్‌లైన్ దెబ్బతిన్నట్లయితే సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా ఖర్చు భరింపజేయాలని తెలిపారు. మండలాల వారీగా



త్రాగునీటి పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్, మొదట మిషన్ భగీరథ నీరు ప్రజలకు చేరేలా చూడాలని, తదుపరి స్థానిక వనరులను వినియోగించాలని, అవసరమైతే బోర్వెల్ ఏర్పాటు చేయాలని, చివరిగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని దశలవారీ చర్యలు సూచించారు.

ఎత్తైన గ్రామాలకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటినీ సరఫరా చేయాలని, సమస్య తలెత్తిన వెంటనే స్పందించాలని తెలిపారు. త్రాగునీటి సమస్యలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన త్రాగునీటి నిధులను జెడ్పీ సీఈఓ సమన్వయంతో అవసరమైన చోట వినియోగించాలని సూచించారు. సరఫరా లేని ఇళ్లను గుర్తించి క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. వేసవి కాలంలో వీధి జంతువులు, చిన్న పక్షులు కూడా నీటి కొరతను ఎదుర్కొంటా యని, గ్రామాలు, మున్సిపాలిటీలలో స్థానిక సంస్థలు చిన్న, చిన్న నీటి గుంతలు (వాటర్ పిట్స్) ఏర్పాటు చేసి వాటికి తగినంత నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

హీట్ వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఒఆర్ఎస్ ప్యాకెట్లను పోలీస్ ఎస్‌హెచ్ఓలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రులు, కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. సన్‌స్ట్రోక్ బాధితుల వివరాలను సేకరించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తగిన ఓఆర్ఎస్ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. లేబర్ శాఖతో సమన్వయం చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కోచింగ్ సెంటర్లు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు బయట నిద్రించకుండా అవగాహన కల్పించాలని, మార్కెట్లు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రజా ప్రదేశాల్లో త్రాగునీరు, ఒఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.



## ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

### అవకతవకలకు తావులేకుండా అక్రిడిటేషన్లు కేటాయించాలి

### టీడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రం

ఖమ్మం, మే 5( వాయిస్ టుడే): ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గత పది సంవత్సరాలుగా జరుగుతున్న ఆర్థిక వ్యవహారాలపై ఆడిటింగ్ చేపట్టడంతో పాటు ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా సాగేందుకు ఎన్నికలు నిర్వహించాలని అలాగే అవకతవకలకు తావులేకుండా అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ - హెచ్ - 2843), ఖమ్మం జిల్లా కమిటీ జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకరకు సోమవారం వినతిపత్రాలు సమర్పించింది. గత పది సంవత్సరాలుగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఓ రెండు యూనియన్లకు సంబంధించిన జర్నలిస్టులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా ఉండకుండా చేస్తున్నారని తెలిపింది. ప్రెస్ మీట్ నిర్వాహకుల వివరాలు, ఆదాయం, ఖర్చులు వాటికి సంబంధించిన బిల్స్ చూపకుండా అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించింది. ప్రశ్నించిన వారిని టార్గెట్ చేస్తూ ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాల్సిన ప్రెస్ క్లబ్ ను భ్రష్టు పట్టిస్తున్నారని, ప్రెస్ క్లబ్ పేరు చెప్పుకొని వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించింది. జర్నలిస్టు వృత్తికే మచ్చ తెస్తున్న ఇటువంటి వ్యవహారాలపై చర్యలు తీసుకోవాలని కోరింది. క్లబ్ నియమ నిబంధనల మేరకు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆడిటింగ్ చేయాల్సిందిగా టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ పై గుత్తాధిపత్యం చెలాయిస్తున్నవారు చివరకు కలెక్టర్ కు ప్రెస్ క్లబ్ పై ఉన్న అధికారమేంటని.. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వరకు పరిస్థితి వచ్చిందని టీడబ్ల్యూజేఎఫ్ టీడబ్ల్యూజేఎఫ్ బృందం కలెక్టర్ దృష్టికి తెచ్చింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ నిర్వహణ సక్రమంగా సాగాలంటే ఆడిటింగ్ ప్రక్రియ చేపట్టడంతో పాటు నియమ నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది. అలాగే అక్రిడిటేషన్ ల కేటాయింపులో అవకతవకలకు తావు లేకుండా చూడాలని కోరింది. అనర్హులు ఏ ఒక్కరికీ అక్రిడిటేషన్ కేటాయించొద్దని, అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలని టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి చేసింది. నిబంధనల పేరుతో పెద్ద పత్రికలను ఇబ్బందులు పెట్టొద్దని, రకరకాల సర్టిఫికెట్ల పేరుతో అక్రిడిటేషన్ లలో కోత విధించొద్దని కోరింది. డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ లు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. ఈ విషయమై రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి సైతం తీసుకువెళ్లినట్లు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి చెప్పారు. స్పందించిన కలెక్టర్ డీపీఆర్వో, డీసీవోలకు చర్యల నిమిత్తమై ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, మధుశ్రీ, జానీపాషా, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దగ్గుబాటి మాధవరావు, ఎన్. రామచంద్రమూర్తి, ఫయాజ్, అర్షద్, పాషా, గణేష్, కొరెకొప్పుల రాంబాబు, గోపి, కిరణ్, డి. రవికుమార్, ఉప్పలయ్య, వి. అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ పరస్పర గౌరవంతో జరుపుకోవాలి

### పోలీస్ కమీషనర్ సునీల్ దత్



ఖమ్మం, మే 5(వాయిస్ టుడే ): బక్రీద్ పండుగను మత సామరస్యంతో, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. బక్రీద్ (ఈద్-ఉల్-అధా) పండుగను పురస్కరించుకొని శాంతియుతంగా జరుపుకునేందుకు ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు,ఖురేసి ప్రతినిధులతో పోలీస్ యంత్రాంగం సమన్వయ సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... గోవధ చేయవద్దని, కేవలం అనుమతించబడిన జంతువులను మాత్రమే, నిబంధనలకు లోబడి బలి ఇవ్వాలని సూచించారు.

అక్రమ పశువుల రవాణాను అరికట్టడానికి అంతర్-రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. పశువులను తరలించేటప్పుడు సరైన ధృవీకరణ పత్రాలు కలిగి ఉండటం తప్పనిసరి అని అన్నారు. ప్రార్థనా స్థలాలు, మసీదుల వద్ద ప్రత్యేక పోలీస్ బందోబస్తు, నిరంతర నిఘా ఉంచనున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వార్తలు, వదంతులు ప్రజలు నమ్మవద్దని, అలాంటి సమాచారాన్ని వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బలి ఇచ్చిన తర్వాత జంతు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, మున్సిపల్ అధికారుల సహకారంతో తొలగించే చర్యలు తీసుకోవాలని మత పెద్దలను కోరారు. ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత పోలీసులకు, కమాండ్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111 కు సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారులు దృష్టికి తీసుకురావాలని కోరారు. సమావేశంలో ఏసీపీ రమణమూర్తి, మహేష్, సిఐ కరుణాకర్, మోహన్ బాబు, బాలకృష్ణ, ఎస్సై మౌలానా పాల్గొన్నారు.

# పిహెచ్‌సి ఎదుట ఆశ వర్కర్‌ల ధర్నా

హుజురాబాద్ మే 5 (వాయిస్ టుడే): రాష్ట్రంలోని ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో కార్యకర్తలు తమ గళాన్ని వినిపించారు. మార్చి, ఏప్రిల్ నెలలకు సంబంధించిన పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు తాడూరి లత మాట్లాడుతూ.. గత రెండు నెలలుగా వేతనాలు అందకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ వేసవి కాలంలో కుటుంబ అవసరాలు, శుభకార్యాలు, అప్పులకు సంబంధించిన ఈఎంఐలు చెల్లించలేక ఇతరులపై ఆధారపడాల్సి వస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



### నెరవేరని ఎన్నికల హామీలు..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని, కానీ రెండేళ్లు గడిచినా ఆచరణలో మార్పు రాలేదని నాయకులు విమర్శించారు. గతంలో చేసిన 15 రోజుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం బుట్టదాఖలు చేసిందని వారు ఆరోపించారు. మార్చి, ఏప్రిల్ బకాయిలను వెంటనే చెల్లించి, ప్రతి నెల 1వ తేదీనే వేతనం అందేలా చూడాలని,కనీస వేతనం రూ. 18,000గా నిర్ణయించాలన్నారు. 2021 జూలై నుంచి డిసెంబర్ వరకు ఆరు నెలల పీఆర్సీ అరియర్స్, లెప్రసీ సర్వే, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీల పెండింగ్ డబ్బులు విడుదల చేయాలన్నారు. ప్రతి ఆదివారం, పండుగ సెలవులతో పాటు 20 రోజుల క్యాజువల్ లీవ్స్, 6 నెలల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, 50 లక్షల ఇన్సూరెన్స్ జీవోను అమలు చేయాలని కోరారు. ఎన్.సి.డి ఆన్‌లైన్ పనులు, స్పుటం డబ్బాల మోత వంటి అదనపు పనుల నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. ఏఎన్ఎం, జీఎన్ఎం శిక్షణ పూర్తి చేసిన వారికి వెంటనే పదోన్నతులు కల్పించాలని, గత 20 ఏళ్లుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న మహిళా కార్యకర్తల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా ఉండటం తగదని యూనియన్ హెచ్చరించింది. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకుంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఆస్పత్రుల్లో తమ కోసం ప్రత్యేక విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని, నాణ్యమైన యూనిఫాం సరఫరా చేయాలని ఈ సందర్భంగా వారు విన్నవించారు. ఈ ఆశ వర్కర్ల సంఘం నాయకులు ఏడుముల్ల సుజాత, కాళేశ్వరం పుష్పలత,జంగా రమాదేవి, ఎండి మదీనా, ముషం విజయలక్ష్మి, కోరేపు సరోజ, ఆశాలు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**